రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపెందుకు.. కన్నదీ విన్నది నలుగురితో పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం. వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
ప్రజల సమస్యలపై గాండీవం తెలుగు దిన పత్రిక
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
9948462690 | 7981054985

https://epaper.gandeevam.in
PRGI TGTEL/25/A0888
ప్రజల సమస్యలపై
# గాండీవం
సంపుటి:02 సంచిక :147 02 మంగళవారం జూన్ 2026
తెలుగు దిన పత్రిక
పేజీలు : 12 వెల:రూ.1/

ప్రజల సమస్యలపై గాండీవం
• జన్మదిన శుభాకాంక్షలు
• పొలిటికల్
• స్వదేశాగమనం
• లీగల్ ప్రకటనలు
• క్లాసిఫైడ్స్
• పదవీ విరమణ
• ప్రారంభోత్సవం
• శ్రద్ధాంజలి
• సినిమా
• వివాహ మహోత్సవం
• షష్టిపూర్తి మహోత్సవం
• అన్ని శుభకార్యాలు
దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
ఏటి రాజారావు సీఈవో
Contact : 9948472690

Published from: Hyderabad, Rangareddy, Medak, Karimnagar, Nizamabad, Adilabad, Khammam, Warangal, Nalgonda, Mahboobnagar.



## పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

పశ్చిమాసియా స్థిరత్వంలో భారత్‌ది కీలక పాత్రన్న ఇజ్రాయెల్ రాయబారి

భారత్ ఆర్థిక వృద్ధి ద్వారా ఈ ప్రాంతానికి ట్రిలియన్ డాలర్ల లబ్ధి

భారతీయుల్లో ఇజ్రాయెల్ పట్ల 'క్రేజీ లవ్' ఉందన్న ప్రధాని నెతన్యాహు

**తెలంగాణ జూన్ 01,గాండీవం**

భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో

# వర్షాభావంపై రైతులకు అవగాహన



- నీటి వినియోగం తక్కువున్న పంటలపై వివరణ
- పంటల మార్పిడి, వైవిధ్యంపై రైతులకు తెలియచేయాలి
- దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునరుద్దరణ
- అత్యవసర పనుల కోసం వేయికోట్ల నిధులతో పనులు
- వర్షాకాల సన్నద్ధతపై అధికారులతో సిఎం సమిక్ష
- స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్1 గాండీవం:**

వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్, ఆరోగ్య, హోం, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

మిగతా 2 లో

## ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

పేచీ కేవలం అక్కడి నాయకులతోనే

ఇక్కడ వేలు పెడతా..గరిటె తిప్పుతామంటే తిప్పి కొడతాం

పవన్ కళ్యాణ్‌కు టిఆర్ఎస్ అధినేత్రి కవిత ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,జూన్1 గాండీవం:**




ఆంధ్రా ప్రజలతో తమకు ఏనాడు పేచీ లేదని, ఉన్నదల్లా అక్కడ ఇరాజకీయ నాయకులతోనే అని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వారు ఇక్కడ పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని

## పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

పేదరికం లేని సమాజమే తన లక్ష్యం

తునిలో పెన్షన్లు పంపిణీలో సిఎం చంద్రబాబు



**కాకినాడ,జూన్1 గాండీవం:**

పేదవాడి ఇంటికెళ్లి పెన్షన్ ఇస్తే.. ఆ ఆనందమే వేరని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అందుకే బటన్ నొక్కడానికి ఇష్టపడట్లేదని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చూడాలనేది తమ ప్రభుత్వ కల అని ఉద్ఘాటించారు.

మిగతా 2 లో

## తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు కుట్ర

బీఆర్ఎస్ పై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,జూన్1 గాండీవం:**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోందంటూ బీఆర్ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చున్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

మిగతా 2 లో



## 'ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్'..

● సీబీఎస్ఈ ఉదంతంపై రాహుల్ గాంధీ నిప్పులు! ● సీబీఎస్ఈ టెండర్లలో అవినీతి జరిగిందన్న రాహుల్ ● ప్రైవేట్ సంస్థ కోసం టెండర్ రూల్స్ మార్చారని విమర్శ ● మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసినట్లు వెల్లడి ● పోర్టల్ హ్యాక్ చేసి లోపాలను బయటపెట్టిన ఎథికల్ హ్యాకర్ ● విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్

**తెలంగాణ జూన్ 01,గాండీవం**

మొబైల్ ఫోన్లతో ఆన్సర్ షీట్లను స్కాన్ చేసి దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 12వ తరగతి డిజిటల్ మూల్యాంకన ప్రక్రియ టెండర్లలో

మిగతా 2 లో

## కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..

యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!

సమర్థులైన, చదువుకున్న యువతను

ఆకర్షించేందుకు కాంగ్రెస్ కొత్త కార్యక్రమం

రాజకీయ నేపథ్యం లేని యువతకు


సువర్ణావకాశమన్న మహేశ్ గౌడ్

టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తామన్న

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



మిగతా 2 లో



## సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

కేంద్రన్యాయశాఖ నోటిఫికేషన్ విడుదల

**న్యూఢిల్లీ,జూన్1 గాండీవం:**

సుప్రీం కోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్లు కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ వెలువరించింది. ఈ జాబితాలో సీనియర్ న్యాయవాది వి మోహన, ప్రస్తుతం బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీ చంద్రశేఖర్,

మిగతా 2 లో




## తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ

హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ ఏంటి ?

తెలంగాణ దిష్టి తగిలిందని ఆనాడు అనలేదా

బిజెపి ప్రోద్బలంతోనే పవన్ యాక్టింగ్

మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

## ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

రైతులను ఆదుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

నేడు ఢిల్లీలో ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహిస్తామని వెల్లడి

**న్యూఢిల్లీ,జూన్1 గాండీవం:**

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం





## పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

నేటి నవనిర్మాణ సభకు అనుమతి నిరాకరణ

**హైదరాబాద్,జూన్1 గాండీవం:**

జనసేనాని,ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలంగాణ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. హైదరాబాద్‌లో మంగళవారం తలపెట్టిన జనసేన నవనిర్మాణ సభకు పోలీసులు

మిగతా 2 లో

## బాల్కపై ఆస్తుల విధ్వంసం కేసు

సెక్షన్ చెల్లదన్న నాంపల్లి కోర్టు

**హైదరాబాద్,జూన్1 గాండీవం:**

సింగరేణి కార్యాలయంపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్టయిన బాల్క సుమన్ వ్యవహారంలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.

మిగతా 2 లో



# లాడ్జీలు,రెస్టారెంట్లు, వైన్ షాపులు, బస్టాండ్ పరిసరాల్లో ఆకస్మిక తనిఖీలు

## గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని-1 టౌన్ పోలీసులు,పోలీస్ యాంటీ నార్కోటిక్స్ వింగ్,నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సంయుక్త ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరిఖని బస్టాండ్, పాన్ షాపులు, స్మోకింగ్ జోన్లు,వైన్ షాపులు,రెస్టారెంట్లు, లాడ్జీలు,ఐబీ కాలనీ పరిసరాలు,ఆటో స్టాండ్లు,టీ స్టాళ్లు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికుల సామగ్రి, అనుమానాస్పద ప్రాంతాలు,అలాగే ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని-1 టౌన్ ఎస్ఐ శ్రీ రమేష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.




# కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కర స్నానం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న

## రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**


సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ కి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో పాటు భాజా భజంత్రీల నడుమ ఘన స్వాగతం పలికారు.ఆలయ ఈఓ,వేద పండితులు ఆశీర్వచనాలు అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ**

"కాళేశ్వరం తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక.సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు పవిత్రమైన అవకాశం.రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది" అని తెలిపారు.

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ**

"కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం.ఈ పుష్కరాలు రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచుతున్నాయి.భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.పుష్కరాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# పవన్ కళ్యాణ్‌కు పోలీసుల షాక్

మొదటి పేజీ తరువాయి

అనుమతి నిరాకరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, శాంతిభద్రతల దృష్ట్యా జనసేన సభకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కోర్టును ఆశ్రయించారు జనసేన నేతలు. నవనిర్మాణ సభకు కోర్టులో అనుమతి లభిస్తుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. జనసేన నేత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము సభ పెట్టట్లేదని, సమావేశం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కన్వెన్షన్ సెంటర్లలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంపై పోలీసులకు సమాచారం ఇస్తే సరిపోతుంది.. అనుమతి ఎందుకు తీసుకోవాలని ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పకుండా పోలీసులు అనుమతి నిరాకరించారని, సమావేశం అనుమతి కోసం కోర్టును ఆశ్రయించామని చెప్పారు. అయితే.. జనసేన సభను అటు అధికార కాంగ్రెస్, విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనసేన సభను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతే ఇక్కడ నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనువణువునా తెలంగాణపై వ్యతిరేకతను నింపుకున్న పవన్... ఇప్పుడు తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీజేపీ ఎజెండాను మోస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. పవన్ కళ్యాణ్ కు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు టీఆర్ఎస్ చీఫ్ కవిత. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని అన్నారు కవిత. టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నామని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు కవిత. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు కవిత. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# వర్షాభావంపై రైతులకు అవగాహన

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా రైతులకు వర్షాభావ పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. అలాగే పంటల మార్పిడి, పంటల వైవిధ్యీకరణ వల్ల కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల పనులపై కూడా సీఎం ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రాజెక్టుల గేట్లు, ఇతర నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పశువుల నష్టం వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే యూరియా మొత్తం తెలంగాణ రైతుల అవసరాల కోసం కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ఆంధ్రా ప్రజలతో ఎప్పుడూ పేచీ లేదు

మొదటి పేజీ తరువాయి

కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ అన్నారు. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఇప్పుడు మళ్లీ ఏర్పడిందని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పర్యటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో టీజీ జనసేన నేతలతో పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో టీఆర్ఎస్ చీఫ్ కవిత పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముందు మీ సెక్రటేరియట్ లోకి నీళ్లు రాకుండా చూసుకోండి.. ఆ తర్వాత తెలంగాణ నవ నిర్మాణ సభ పెట్టుకోండని కవిత అన్నారు.టీఆర్ఎస్ 2.0తో పెట్టుకుంటే మూతి పళ్లు రాలుతాయని..ఒకసారి పెట్టుకుంటే తెలంగాణ తెచ్చుకున్నా మని..మళ్లీ మా జోలికొస్తే మూతి పళ్లు రాలుతాయని అన్నారు. ఆంధ్రాలో రాజధాని కట్టడం చేతకాకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. తెలంగాణలో ఏపీ ఏజెంట్ సీఎంగా ఉండటంతో డ్రామాలు చేస్తున్నారని అన్నారు.

# కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..

**తెలంగాణ జూన్ 01,గాండీవం**

రాజకీయాల్లోకి సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఒక సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో పార్టీ తరఫున వినూత్నమైన 'టాలెంట్ హంట్' ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రకటించారు. ప్రజా జీవితంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ ఒక సువర్ణావకాశాన్ని కల్పిస్తోందని, దేశ నిర్మాణంలో యువత ప్రధాన పాత్ర పోషించాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల నుంచే ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.ఇది సాధారణ పార్టీ చేరికల లాంటి కార్యక్రమం కాదని, సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరినీ వారి రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా ఆహ్వానిస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ టాలెంట్ హంట్ ద్వారా పార్టీ అధికారిక ప్రతినిధులను పూర్తిగా పారదర్శకమైన పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై బలమైన అవగాహన ఉండటం, లౌకికవాదం పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉండటం, సామాజిక సేవపై నిజమైన ఆసక్తితో పాటు ప్రజలతో సమర్థవంతంగా మాట్లాడగలిగే నైపుణ్యం ఉన్నవారిని ఈ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు.సాంప్రదాయ రాజకీయ సంబంధాలు లేకపోయినా కేవలం ప్రతిభ, స్పష్టమైన విజన్, సేవా దృక్పథం ఉన్న మంచి వ్యక్తుల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ వేదికను అందిస్తోందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలకు భిన్నంగా, క్షేత్రస్థాయి నుంచి సరికొత్త రక్తాన్ని పార్టీలోకి ఆహ్వానించడానికి కాంగ్రెస్ వేసిన ఈ అడుగు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహ యువతలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# తెలంగాణపై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ

**సిద్దిపేట,జూన్1 గాండీవం:**మొదటి పేజీ తరువాయి

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ 'నవనిర్మాణ సభ' పెడతాననడాన్ని ఆయన ఆక్షేపించారు. భాజపాతో ఒప్పందం మేరకే పవన్ నటన ప్రారంభించారని ఆరోపించారు. తెలంగాణను భాజపాకు తాకట్టు పెట్టడమే ఆయన చెప్పే నవనిర్మాణమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల దిష్టి తగిలి కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని పవన్ గతంలో అన్నారని.. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు అన్నం మానేశానని పవన్ చెప్పారని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పవన్ కళ్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ముందుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గతంలో మాట్లాడారని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం తినలేదని బహిరంగంగా చెప్పారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణపై విషం కక్కుతూ, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి ఇక్కడ సభ నిర్వహించే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే అదే రోజున హైదరాబాద్‌లో నవనిర్మాణ సభ నిర్వహించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణలో విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం జరుగుతోందని, ఇందులో బీజేపీతో పవన్ కళ్యాణ్‌కు లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు.

# 'ఫోన్లతో ఆన్సర్ షీట్ల స్కానింగ్'..

మొదటి పేజీ తరువాయి

భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఓ ప్రైవేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలను తుంగలో తొక్కడం వల్లే విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు.

**ఒక్క కంపెనీ కోసం?**

ఈ వివాదంపై పరిశోధన చేసిన విద్యార్థి సార్థక్ సిద్ధాంత్ నివేదికను రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మే 2025లో విడుదల చేసిన సీబీఎస్ఈ టెండర్ నిబంధనల ప్రకారం.. ఆన్సర్ షీట్లను ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లతో కనీసం 300 డీపీఐ స్పష్టతతో స్కాన్ చేయాలి. కానీ ఆగస్టులో మళ్లీ విడుదల చేసిన టెండర్‌లో ఈ రూల్స్ అన్నింటినీ గుట్టుచప్పుడు కాకుండా తొలగించారు" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. 'కోఎఫ్ట్ ఎడ్యూటెక్' అనే ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్ కట్టబెట్టడానికే నిబంధనలను మార్చారని ఆరోపించారు.

**మొబైల్ ఫోన్లతో స్కాన్**

టెండర్ మార్పుల వల్ల స్కాన్ల క్వాలిటీని 200 డీపీఐకి తగ్గించారని చివరికి సదరు సంస్థ ఆన్సర్ షీట్లను ప్రొఫెషనల్ స్కానర్లతో కాకుండా మొబైల్ ఫోన్లతో స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఫలితంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పేజీలు సరిగ్గా కనిపించకపోవడం, బ్లర్‌గా మారడం, కొన్ని పేజీలు పూర్తిగా మాయమవడం వంటి దారుణాలు జరిగాయన్నారు. ఇవన్నీ పొరపాట్లు కావని, ఒక వెండర్‌కు లాభం చేకూర్చడం కోసం చేసిన పక్కా ప్లాన్ అని, ఇది ముమ్మాటికీ పెద్ద మోసమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రధాని మౌనంపై విమర్శలు**

దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన ఈ భారీ స్కామ్‌పై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘోర వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**ఎథికల్ హ్యాకర్ బయటపెట్టిన లోపాలు**

మరోవైపు 19 ఏళ్ల ఎథికల్ హ్యాకర్ నిసర్గ అధికారి కూడా ఈ డిజిటల్ మూల్యాంకన పోర్టల్‌లోని భద్రతా లోపాలను స్క్రీన్ షాట్లతో సహా బయటపెట్టారు. ఇంటర్నెట్ ఉన్న ఎవరైనా విద్యార్థుల ఆన్సర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అలాగే స్కాన్ చేసిన పేజీలపై మొబైల్ ఫోన్ల నీడలు, మడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సార్థక్ సిద్ధాంత్ కూడా ఆధారాలను బయటపెట్టారు. ప్రొఫెషనల్ స్కానర్లు వాడితే ఇలాంటి నీడలు రావడం అసాధ్యమని బోర్డును ప్రశ్నించారు.

# పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

మొదటి పేజీ తరువాయి

**ట్రిలియన్ డాలర్ల వ్యాపారానికి వేదిక**

ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు.

**భారతీయుల్లో ఇజ్రాయెల్‌పై 'క్రేజీ లవ్'**

ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

# పేదలకు నేరుగా పెన్షన్ ఇస్తేనే ఆనందం

మొదటి పేజీ తరువాయి

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో సీఎం సోమవారం పర్యటించారు. తుని నియోజకవర్గం, చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పెన్షన్ల ద్వారా 62.34 లక్షల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతే రద్దుచేశారని తెలిపారు. ఒక్కో కుటుంబానికి 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి రాజకీయంగా ఎదిగేలా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు ఉచిత సిలిండర్లు సరఫరా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దని తాను, పవన్ కల్యాణ్ కలిశామని ప్రస్తావించారు. మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లామని.. మూడు పార్టీలు కలిసింది ఈ జూన్‌లోనే అని చెప్పారు. జూన్ నెలకో ప్రత్యేకత ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తుని తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని తెలిపారు. దుర్మార్గులతో యుద్ధం చేయాల్సి వస్తోందని అన్నారు. కత్తులు, కటారాలు తీసుకొచ్చినా ఫర్వాలేదు.. ఇక్కడ తాను ఉన్నానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. నంద్యాలలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైసీపీ నేతలే ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. ఆ నెపాన్ని టీడీపీపై నెట్టాలని చూశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు కుట్ర

మొదటి పేజీ తరువాయి

మొన్నటి వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. చెట్టాపట్టాలు వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వ్యతిరేకులను ఓడించేందుకు కేసీఆర్ అన్ని విధాల సహాయం చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో తెలంగాణలో కూటమి పోటీ చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి వచ్చినా ఇంకెవరు వచ్చినా తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతల తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎండగట్టారు.

# ధాన్యం సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. నేడు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదురుగు జడ్జిలు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు,ప్రస్తుత మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ , జమ్మూకశ్మీర్ హైకోర్టు సీజే జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. ఇటీవలే సీజేఐ నేతృత్వంలోని కొలీజియం వీరి పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వీరిలో వి. మోహన ఒక్కరే సీనియర్ న్యాయవాది. న్యాయవాది మోహన 1988లో కోయంబత్తూరు లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అయిదేళ్ల లా డిగ్రీ మొదటి బ్యాచ్ విద్యార్థి. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ఇందు మల్హోత్రా, సీఎస్ వైద్యనాథన్‌ల వద్ద జూనియర్‌గా ఉన్నారు. 1996లో ఏఓఆర్ పరీక్ష పాసైన తర్వాత దిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. వివిధ కేసుల్లో సీనియర్ న్యాయవాదులు కపిల్‌సిబల్, కె.కె.వేణుగోపాల్, పి.చిదంబరం, అరున్‌జైట్లీ, అంద్యార్జునలతో కలిసి పనిచేశారు. 2015 ఏప్రిల్ 23న సీనియర్ న్యాయవాది హోదా పొందారు. ఈమె చేరికతో సుప్రీం కోర్టులో మహిళా జడ్జిల సంఖ్య 2కు చేరినట్లయింది.

# బాల్కపై ఆస్తుల విధ్వంసం కేసు

మొదటి పేజీ తరువాయి

అతడిపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం సెక్షన్ వర్తించదని నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది. బాల్క సుమన్‌పై కేసులో 2 సెక్షన్లు మాత్రమే వర్తిస్తాయని కోర్టు వెల్లడించింది. అతడిపై నమోదు చేసిన మిగిలిన సెక్షన్లను నాంపల్లి కోర్టు తొలగించింది. బాల్క సుమన్‌పై నమోదైన కేసు నేపథ్యంలో సోమవారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. సుమన్ రిమాండ్ రిజక్ట్ కోరుతూ మెమోను దాఖలు చేశారు. మే 26వ తేదీన తెలంగాణ భవన్‌లో టీబీజీకేఎస్ సమావేశంలో బాల్క సుమన్ మాట్లాడుతూ.. నాంపల్లిలోని సింగరేణి భవన్‌తోపాటు మందమర్రిలోని సింగరేణి జీఎం కార్యాలయంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సింగరేణి భవన్ అధికారులు నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతనికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శిగా. పెండ్యాల....

## మహాసభలో అంచలంచెలుగా ఎదిగిన. పెండ్యాల..

## అమరవాది చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న విజయ భాస్కర్..

**జూలూరుపాడు జూన్ 1 గాండీవం:**

ఆర్యవైశ్య మహాసభలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచెలుగా ఎదిగారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు గ్రామానికి చెందిన పెండ్యాల విజయభాస్కర్, గత మూడున్నర దశాబ్దాల క్రితం నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ధారా రామ నరసింహం గారి ప్రోత్సాహంతో మహాసభలో సభ్యత్వం పొందారు నాటినుండి ఆర్యవైశ్య యువజన సంఘం మండల స్థాయి బాధ్యత నుండి జిల్లా యువజన సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. తర్వాత మండల ఆర్యవైశ్య మహాసభ లో పలు పదవులను నిర్వహించారు. తనకున్న అనుభవంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభలో వివిధ పదవులను చేపట్టారు. సుజాతనగర్ నియోజకవర్గ కన్వీనర్ గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లాల విభజన అనంతరం జిల్లా మహాసభకు తొలి కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు గౌరవాధ్యక్షులుగా పని చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కార్యవర్గంలో కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. జిల్లాలో గత నాలుగు పర్యాయలుగా జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లో కీలకపాత్రను పోషించి తన ప్రత్యేక తను చాటుకుని పలువురి మన్ననలను పొందారు. తన వంతు కర్తవ్యం గా పలు సేవా కార్యక్రమాలను నిర్వహింపజేసి ఆర్యవైశ్య మహాసభ



అభివృద్ధికి సభ్యత్వ నమోదుకు చేస్తున్న కృషిని గుర్తించిన ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రస్తుత కార్యవర్గంలో కార్యదర్శిగా నియమింపజేసి నేడు హైదరాబాదులోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ తనను కార్యదర్శిగా నియమింపజేసిన రాష్ట్ర అధ్యక్షులు మరవాది లక్ష్మీనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

# బస్టాండ్ల అభివృద్ధి పనులకు 3 కోట్ల నిధులు మంజూరు: మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి జిల్లా:మే 31 గాండీవం**

పెద్దపల్లి జిల్లా మంథని అభివృద్ధి సిగలో మరో మణిహారం చేరనున్న ది. రూ.3 కోట్లతో అధు నాతన హంగులతో మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ బస్టాం డ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడ తాయని, పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీనిలో భాగంగా.. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మంథని బస్టాండ్లో రెండు అదనపు ఫ్లాట్ ఫారాల నిర్మాణం కోసం 74 లక్షలు ఇతర అభివృద్ధి పనులకు19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆదివారం మధ్యా హ్నం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, తో పాటు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలతో కలిసి మంథని బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల కోసం ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించిందని కుంభమేళను తలపించే స్థాయిలో గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నానని చెప్పారు.కాగా..తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రత్యేక చొరవ తో సర్వంగ సుందరం గా మంథని నడి ఒడ్డున గల బస్టాండు భవన నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నారు.




# కల్వచర్లలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

## పేదల సొంతింటి కల సాకారం

## సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు.పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం,కల్వచర్ల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.గ్రామానికి చెందిన లబ్ధిదారులు సౌమిత్రి లావణ్య,బొల్లపల్లి లావణ్య-భాస్కర్,మరియు మెడగొని వర్షిత-వెంకటేష్ కుటుంబాలకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి,రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.లబ్ధిదారుల కుటుంబాలు నూతన గృహాల్లోకి సంతోషంగా గృహప్రవేశం చేశాయి.

**సంక్షేమ ఫలాలు అందరికీ చేరడమే లక్ష్యం**

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.పేద ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే ధ్యేయంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఈ గృహ నిర్మాణ పథకం ఎంతో ఆసరాగా నిలిచిందని,లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.తమ సొంతింటి కలను నిజం చేసినందుకు లబ్ధిదారులతో పాటు గ్రామ ప్రజలు ప్రభుత్వంపై,గ్రామ పంచాయతీ పాలకవర్గంపై హర్షం వ్యక్తం చేశారు.గ్రామ వికాసానికి,అర్హులైన వారికి ఇళ్లు చేకూరడానికి సహకరించిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ విశేష కార్యక్రమంలో ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ రేఖ,గ్రామ కార్యదర్శి చిలికాని శ్రీధర్,కారోబార్ దొడ్డి పార్టీ కనకయ్య,వార్డు సభ్యులు రోడ్డ విజయ్‌తో పాటు గ్రామ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.







# మాజీ మంత్రి హరీష్ రావు నీ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు

**మెదక్ జిల్లా టేక్మాల్ మండలం గాండీవం దినపత్రిక జూన్ 1**

తెలంగాణ బీఆర్ఎస్ (దీ=హ) మైనారిటీ నాయకులు మాజీ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు గారి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కలిసి, అజ్మీర్ షరీఫ్ చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆశీస్సులు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి, సామరస్యం, మరియు అభివృద్ధి కోసం ప్రార్థిస్తూ.. ఈ చాదర్‌ను అజ్మీర్ షరీఫ్ దర్గాలో సమర్పించడానికి ఈ బృందం అక్కడికి వెళ్లనున్నది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ టెక్మల్ ఎం.ఏ. ముఖ్తార్, సిద్దిపేటకు చెందిన జమ్ము ఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, అక్బర్, మెరాజ్ ఖాన్, షేక్ ఫరీద్, జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ హకీమ్ లతో పాటు పలువురు మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని హరీష్ రావు గారికి శుభాకాంక్షలు తెలిపారు.





# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న. సర్పంచ్ కొర్సా రమేష్...

**జూలూరుపాడు జూన్ 1 గాండీవం:**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా వైరా నియోజకవర్గం.జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లను సామూహిక గృహప్రవేశాలలో భాగంగా అనంతారం గ్రామంలో సర్పంచ్ కొర్సా రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు ప్రారంభించిన సర్పంచ్ రమేష్. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శైలజ, ఉప సర్పంచ్ కుంజా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు, బండారు తిరుమలరావు, గణప శ్రీకాంత్, గ్రామ దీపిక రేపాల లక్ష్మి, వివో అధ్యక్షురాలు మలకం శిరీష, వార్డు నెంబర్లు బండారు అమల, ఇర్పా సునీత, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పోగుల బాలకృష్ణ, బండారు నాగేశ్వరరావు, సానం.రవి, తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద శంకరంపేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ

**పెద్ద శంకరంపేట్: జూన్1: గాండీవం:**

పెద్ద శంకరంపేట మండల నూతన తహసిల్దార్ గా నారాయణ సోమవారం బాధ్యతను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టరేట్ లో సూపర్డెంట్ గా విధులు నిర్వర్తించారు. అనంతరం పెద్ద శంకరంపేట తాహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించాను అని ఆయన అన్నారు. ఇంచార్జ్ తహసిల్దార్ గా కొనసాగిన ప్రభుదాస్ ప్రస్తుతం ఇంచార్జ్ డిప్యూటీ తాహసిల్దారుగా కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు తెలియజేశారు.




# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు...

**01-06-26 గాండీవం దినపత్రిక భద్రాచలం నియోజకవర్గం.**

దుమ్ముగూడెం మండలంలో నరసాపురం, లచ్చిగూడెం, లక్ష్మీనగరం, నారాయణరావుపేట గ్రామాలలో 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు... మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజలు ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి అభినందనలు తెలియజేసి, ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం

## గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎంపీడీఓ గంగాధర్, సర్పంచ్ ముక్కెర విజయ్

**ఆలూర్ జూన్ 1 గాండివం**

ఆలూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటిలో సోమవారం గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీఓ గంగాధర్ ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నాయని అన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ గంగాధర్ మాట్లాడుతూ, పేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకంగా మారిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు మెరుగైన జీవనం సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్, హౌసింగ్ ఏ ఈ ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నారాయణ, చిరంజీవి, సంజీవ్, భాస్కర్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ మెంబెర్ వైస్ మల్లారెడ్డి, వార్డ్ సభ్యులు రాము, భాస్కర్, రంజిత్, కాంగ్రెస్ నాయకులు ఉదయ్,కిషన్, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, కరాబర్ సంతోష్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం

## గృహ ప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ యల్లా, సాయిరెడ్డి ఆర్ఐ అరవింద్

**ఆలూర్ జూన్ 1 గాండివం**

ఆలూర్ మండలంలోని మిర్దపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటిలో సోమవారం గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఆర్ఐ అరవింద్ ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యల్లా సాయిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నాయని అన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ఐ అరవింద్ మాట్లాడుతూ, పేదలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకంగా మారిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు మెరుగైన జీవనం సాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలుగోన్నారు.



# కేసీఆర్ దీక్ష.. విద్యార్థుల త్యాగఫలమే తెలంగాణ

ప్రజలకు రాష్ట్రావతరణ శుభాకాంక్షలు: బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**వైరా నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతినిధి (గాండివం జూన్ 01)**



ఆనాడు ఉద్యమనేతగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఎంతోమంది విద్యార్థుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు.తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తెలంగాణ పోరాటం అగ్నికణంగా ఎగిసి పడిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబండ వర్గాలు సమర శంఖారావం పూరించాయని గుర్తుచేశారు.కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలు ముందుకు సాగి కేంద్రం మెడలు వంచి తెలంగాణను సాధించారని తెలిపారు.వంటావార్పు, సడక్ బంద్, రైల్‌రోకో, మానవహారాలు, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, ధూమ్ ధామ్ కళాప్రదర్శనలతో ఆనాడు తెలంగాణ రాష్ట్రమంతా దద్దరిల్లిపోయిందని పేర్కొన్నారు.చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్కే దక్కిందని గుర్తుచేశారు. పదేండ్ల తన పాలనా కాలంలో సీఎంగా కేసీఆర్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, బంగారు తెలంగాణ తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ఈ రెండున్నర కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం మళ్లీ అధోగతి పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.వైరా నియోజకవర్గ వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అమరవీరులకు నివాళులు అర్పించాలని సూచించారు. వేడుకల సందర్భంగా జాతీయ జెండాను, బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి సంబురాలు చేసుకోవాలని లకావత్ గిరిబాబు పిలుపునిచ్చారు.

# ఇల్లందు నియోజకవర్గం వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య





**ఇల్లందుల నియోజకవర్గం గాండీవం దినపత్రిక జూన్ 1**

ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళు తప్ప గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఒక్క ఇళ్ళు ఇవ్వలే-ఎమ్మెల్యే కనకయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న గారి నేతృత్వంలో రెండో విడత ఇందిరమ్మఇళ్ళుఇవ్వబోతున్నాంకార్, ఆటో, ట్రాక్టర్ వంటి వాహనాలు ఉన్న లబ్ధిదారులకు కుడా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం.ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ళ తో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాంతెలంగాణ రాష్టం ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని ఇల్లందు టౌన్, మండలం, టేకులపల్లి, గార్ల, బయ్యారం మండలాలలో ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తి అవ్వడంతో మర్రిగూడెం, సంతులాల్ బోడుతండా, చల్లసముద్రం, ఇల్లందు టౌన్, 09,10 వార్డులు,టేకులపల్లి, గోలియా తండా, 9వ మైలుతండా, బేతంపుడి, రోళ్ళపాడు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైలి లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించిన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో లిజిల్లా కాంగ్రెస్ నాయకులుకోరంసురేందర్ఇల్లందు పురపాలకం చైర్మెన్, వైస్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, పెండేల రాజు, ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్,గార్ల బయ్యారం సొసైటి చైర్మెన్లు వడ్లమూడి దుర్గా ప్రసాద్, మూల మధుకర్ రెడ్డి, మాజీ పురపాలకం చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,టేకులపల్లి మండలం, ఇల్లందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ సుందర్, బోళ్ళ సూర్యం, మాజీ మార్కెట్ చైర్మెన్ భుక్యా నాగేశ్వరరావు,సర్పంచులు బానోత్ పూర్ణ, సుభాష్ చంద్రబోస్, ఊకే సునిత, కొడెం రాఘవమ్మ,బానోత్ పార్వతి హతిరాం, గంగావత్ రాంసింగ్, భుక్యా రాంసింగ్, గుగులోత్ మణి, ఇల్లందు పురపాలకం గౌరవ కౌన్సలర్స్,నాయకులు ఈది గణేష్, రాసమళ్ళ నాగేశ్వరరావు,తిరుమల ప్రభాకర్ రెడ్డి,తాటి భిక్షం,తాళ్ళపల్లి క్రిష్ణ, షంశద్ బేగం, కాలే ప్రసాద్ పోటు రవి, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి మండలంలో పర్యటించిన బానోత్ మనీషా లక్ష్మి (మదన్ లాల్)

**వైరా నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ (గాండివం జూన్ 01)**

వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలం లో విస్తృతంగా పర్యటించిన వైరా నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె బానోత్ మనీషా లక్ష్మి భాగ్యనగర్ తండా లో కే కే ట్రేడర్స్ అజ్మీరా కిరణ్ (ఫెర్టిలైజర్ షాప్) ని రిబ్బన్ కట్ చేసి మనీషా లక్ష్మి ప్రారంభిచారు.అనంతరం సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడొత్ జగన్ ఇంట్లో తేనీటి విందు హాజరయ్యారు. మరియ సింగరేణి మండల బి ఆర్ స్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సిలర్--సుజాత ఇంట్లో తేనీటి విందులో మనీషా లక్ష్మి పాల్గొన్నారు. కారేపల్లి లో ఉద్యమకారుడు బి ఆర్ స్ పార్టీ నాయకుడు సోముధుల నాగరాజు ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కారేపల్లి లో జిల్లా మైనారిటీ నాయకులు ఎని గౌసద్దీన్ ఇంట్లో తేనీటి విందు లో మనీషా లక్ష్మి పాల్గొన్నారు. వారి వెంట సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకొడొత్ జగన్ నాయక్. డోకేన రవీందర్.బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్. సుజాత.ఎనిగౌసద్దీన్.మాజీ సర్పంచ్లు జర్పాల హచ్చు. మోహన్ .జడల కళ్యాణ్ .ధారావత్ వికాస్. బానోత్ రాజేష్.మణికొండ నాగేశ్వరరావు. తెలగొల్లా రామారావు.మురళి. పేర్ని వెంకటేశ్వర్లు.పొడుగు హరీష్.రమేష్. మూతి కోటేశ్వరరావు.అజ్మీరా రవి. వెంకట్.ఖలీల్ ఖాన్. సురేష్.వెంకట్ తదితరులు పాల్గొన్నారు



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మీ తాను నాగారం లో కిరాయికి ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని,తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభిస్తుందని ఒంటరి మహిళలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం నెలకు 35 కిలోల బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 5-54,లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల 3,50,000 నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ జూన్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం చిన్న ముబారక్ పూర్ గ్రామానికి చెందిన నరసింహులు గారి తండ్రిఇటీవల మరణించగా మరియు కంగ్టి మండల కేంద్ర సర్పంచ్ కృష్ణా ముదిరాజ్ గారి తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి భౌతికగాయానికి నివాళులు అర్పించింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీలు మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్,సర్పంచులు రాజు పటేల్, శివాజీ పటేల్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కాశీరాం, నాయకులు గోవింద్ రెడ్డి, కిషోర్, చిరంజీవి, సాయిలు, విటల్, శీను తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**(మహబూబాబాద్ జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1 )**

అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు,పట్ల మధు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేత అర్హత లేని టీచర్లతో,నడుపుతున్న ప్రైవేట్,పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్,జిల్లా నాయకులు కోలిపాక వీరేందర్,వాసు,మహేష్ తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేటలో సభ్యత్వ సునామీ

-- జర్నలిస్టులకు భరోసా ఇస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు

**సూర్యాపేట గాంధీనం దినపత్రిక జూన్ 1**

అక్రిడిటేషన్ నుంచి ఇంటి స్థలం దాకా -- టియుడబ్ల్యూజే ఐజేయు తీసుకుంటుంది బాధ్యత జర్నలిస్టుల సమస్యలపై ఎల్లప్పుడూ రాజీలేని పోరు సల్పుతూ, అర్థ శతాబ్ద కాలంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామని టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు.టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీనియర్ జర్నలిస్టులు ఎస్కే ఆసిఫ్, ఎస్కే అహ్మద్ లకు యూనియన్ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకులు ఎవరైనా జర్నలిస్టుల పక్షాన నిలబడే సంఘం టియుడబ్ల్యూజే ఐజేయు మాత్రమేనని స్పష్టం చేశారు.జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో త్వరలో జిల్లాలో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపుదలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, తండు వెంకన్న, కందుకూరి యాదగిరి, సురేందర్, షేక్ జహీర్, కొండ్లె కృష్ణయ్య, రామచంద్ర రాజు, దుస్సా చంద్రశేఖర్, దుర్గం బాలు, పోలోజు సందీప్, వెంకట్, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ.

**కొడిమ్యాల:జూన్01(గాండీవం).**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున కళాశాలలో ప్రథమ సంవత్సరం అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పూజం గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కళాశాల ప్రారంభం తొలి రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు చేపట్టడం చాలా సంతోషమన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి అనేక సదుపాయాలను కల్పిస్తుందని,విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొనుటకు జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, నాంపల్లి,జైపాల్ రెడ్డి,ప్రమోద్ కుమార్,బాలకృష్ణ రెడ్డి, జయశీల,అనిల్ కుమార్, తిరుపతి,నర్సయ్య,సుమన్, భాస్కర్,శ్యామ్ కుమార్, అఫీస్ సిబ్బంది మోహన్, బాబూమియా,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసముందర్ గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**గాండీవం న్యూస్,జూన్ 0-1:**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కొనసముందర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.కమిటీ అధ్యక్షుడిగా సూర చిన్న గంగాధర్,ఉపాధ్యక్షుడిగా మందుల మహేష్, క్యాషియర్‌గా మేల్ల అరవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సలహాదారులుగా కొండా శంకర్,సోన్న రమేష్‌లను నియమించారు.కార్యవర్గ సభ్యులుగా భలేరావు నర్సయ్య,వడ్ల గంగాధర్,మేకల శ్రీనివాస్,యాట రాజేందర్,శేట్పల్లి లక్ష్మణ్,బద్దం చందర్,పొనుగంటి నర్సయ్య,తప్ప నడ్పన్న,పెర్కా గంగారం,గుర్రపు రాజన్నలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు.



# సింగరేణి సంస్థలో అసలైన ఐఎన్టియుసి సింగరేణి మైన్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్

**రాంచీలో జరిగిన ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ సమావేశంలో అధ్యక్షురాలుగా ఎన్నికైన సోమారపు విజయలక్ష్మి**

**ప్రధాన కార్యదర్శిగా కటుకూరి శ్రీనివాసరెడ్డి**

**సహాయ కార్యదర్శిగా మారేని ఉదయ్ కుమార్**

**సింగరేణి కార్మికుల శ్రేయస్సు నా ఊపిరిగా పనిచేస్తా**

**రాంచి సమావేశం నుండి విజయలక్ష్మి ప్రకటన**




**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ నేషనల్ కాన్ఫరెన్స్ రాంచీలో జరగగా ఆ సమావేశంలో తెలంగాణ తల మాణికం సింగరేణి కాంగ్రెస్ సంస్థ లో సింగరేణి మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ఐ ఎన్ టి సి అనుబంధ యూనియన్ కు సోమారపు విజయలక్ష్మిని అధ్యక్షులుగా నియమిస్తూ సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన ఆల్ ఇండియా కాన్ఫరెన్స్లో దేశంలో ఉండే అన్ని రాష్ట్రాల నుండి ఐఎన్టీయూసీ ప్రతినిధులు హాజరైనారు ఈ సమావేశంలో జాతీయస్థాయిలో ఐఎన్టీయూసీ అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ ధీరజ్ ప్రకాష్ సాహును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతినిధిగా సోమారపు విజయలక్ష్మి తో పాటు కట్కూరి శ్రీనివాసరెడ్డి పోరేని ఉదయ్ కుమార్లు కూడా హాజరైనారు దేశవ్యాప్తంగా వచ్చిన ఐఎన్టీయూసీ ప్రతినిధుల సమావేశంలో ఐఎన్టీయూసీ యొక్క బాగోగులను దీని యొక్క ప్రాతినిధ్యాన్ని దేశంలో ఉండే ప్రధాన పరిశ్రమల్లో పూర్తిస్థాయిలో ఉండేలా కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించుకున్నారు ఈ నిర్ణయం లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచినటువంటి సింగరేణి సంస్థలో అసలైన ఐఎన్టీయూసీ సింగరేణి మైన వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఐ ఎన్ టి సి కి అనుబంధంగా ఉన్నత స్థాయికి తీసుకురావాలని ఆ తీసుక వచ్చే బాధ్యతలను జాతీయస్థాయిలో అధ్యక్షులు సాహూ సోమారపు విజయలక్ష్మిని అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా కట్కూరి శ్రీనివాసరెడ్డిని సహాయ కార్యదర్శిగా పోరేమి ఉదయ్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ ఉత్తర్వులను సింగరేణి చైర్మన్ కి కూడా పంపించారు హర్షధ్వనాల మధ్య అధ్యక్షులుగా ఎన్నికైన విజయలక్ష్మి మాట్లాడుతూ జాతీయస్థాయిలో అన్ని పరిశ్రమల్లో మనమంతా కలిసికట్టుగా ఐ ఎన్ టి సి యూనియన్ బలోపేతానికి ముందుండాలని నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు అనంతరం తెలంగాణలోని అతిపెద్ద పరిశ్రమగా కొనసాగుతున్న సింగరేణి కాంగ్రెస్ సంస్థకు నన్ను అధ్యక్షులుగా మా సహోదరులను ప్రధాన కార్యదర్శిగా సహాయ కార్యదర్శిగా నియమించడం పట్ల వారు జాతీయస్థాయి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి సంస్థ కార్మికుల శ్రేయస్సు నా ప్రధాన కర్తవ్యం గా నేను భావిస్తూ ఆ ప్రాంతాలకు వెళ్లి అన్ని ఏరియాల్లో ఉండే సింగరేణి కార్మికులను కలుసుకొని స్థితిగతులను తెలుసుకొని వారి సంక్షేమం కోసం కలిసికట్టుగా పూర్తిస్థాయిలో కమిటీలు వేసి కృషి చేస్తామని హర్షధ్వనాల మధ్య హామీ ఇచ్చారు. ఇప్పటివరకు విజయలక్ష్మి జాతీయస్థాయి ఐఎన్టీయూసీకి ఉపాధ్యక్షులుగా కొనసాగుతూ ఐ ఎన్ టి సి కి చేస్తున్న సేవలను గుర్తించి ప్రస్తుతం సింగరేణి మైన వర్కర్స్ ఫెడరేషన్కు అధ్యక్షులుగా నియమించారు సింగరేణి సింగరేణి వ్యాప్తంగా పర్యటించి అన్ని ఏరియాలలో పూర్తిస్థాయిలో కమిటీలు వేసి రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో మన యూనియన్ యొక్క ప్రతిష్టను పెంచుతూ గుర్తింపు సంఘం యూనియన్ గా నిలబెట్టడానికి సరైన కృషి చేస్తానని విజయలక్ష్మి తో పాటు కటుకూరి శ్రీనివాసరెడ్డి ఉదయ్ కుమారులు అంటున్నారు



# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి:: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, గాండీవం దినపత్రిక జూన్ 01:--**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# "మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా బాబు జగ్జీవన్ రామ్ భవనం కేటాయించాలి

**ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎమ్మెల్యే...**

**ఇప్పుడు మాదిగల ఆత్మగౌరవ భవనానికి కూడా న్యాయం చేయాలి**

**-- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు వీ(్రూ వినతి"**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి , జూన్ 1 గాండీవం:**



జగిత్యాల జిల్లాలో అతిపెద్ద దళిత సామాజిక వర్గమైన మాదిగలకు ఇప్పటి వరకు ఆత్మగౌరవ సంఘ భవనం లేకపోవడం బాధాకరమని, మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరుతో ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారం దివాకర్ మాదిగ.ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశానికి విశిష్ట సేవలు అందించిన తొలి దళిత ఉప ప్రధాని, కేంద్ర మంత్రి, హరిత విప్లవానికి మార్గదర్శకుడు, రక్షణ మంత్రిగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరును జగిత్యాల జిల్లాలో చిరస్థాయిగా నిలిపేందుకు ఆత్మగౌరవ సంఘ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన 30 సంవత్సరాల పోరాటం చారిత్రాత్మకమని, తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అనుకూలంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఓటు వేయడం పట్ల మాదిగ సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో మాదిగ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధిగా పేరుగాంచిన డా. సంజయ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించి మాదిగ సమాజం గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలాగా మహనీయులు .. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని ఏర్పాటు చేసేలాగా చూస్తానని ఎమ్మార్పీఎస్ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ బొల్లె అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పడిగెల చంద్రయ్య మాదిగ దు మల గంగాధర్ మాదిగ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ మాదిగ టౌన్ ఎం ఎస్ పి ఇన్చార్జ్ మారంపల్లి శంకర్ మాదిగ అంతర్గాం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ రాజేష్ మాదిగ..మల్లేశం మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఓక్లే పాఠశాలకు ఇంటర్నేషనల్ గుర్తింపు లేదు

**సీబీఎస్ఈ సిలబస్ బోధించే విధంగా అనుమతి లేదు**

**ఒకటి నుండి 8వ తరగతి వరకు మాత్రమే రాష్ట్ర విద్యాశాఖ అనుమతి మాత్రమే ఉంది**

**ఓక్లే పాఠశాల యాజమాన్యం ప్రచారంపై**

**తేల్చి చెప్పిన రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం**

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**





రామగుండం మండల విద్యాశాఖాధికారి గోదావరిఖనిలోని ఓక్లే స్కూల్ యాజమాన్యానికి పాఠశాల విద్యాశాఖ నిబంధనలు మరియు అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినందుకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారుల నుండి అవసరమైన అనుమతులు, అఫిలియేషన్లు పొందకుండానే తమ పాఠశాలను "సీబీఎస్ఈ స్కూల్" మరియు "ఇంటర్నేషనల్ స్కూల్"గా ప్రచారం చేస్తున్నట్లు గుర్తించబడింది. అదేవిధంగా, జిల్లా విద్యాశాఖాధికారి, పెద్దపల్లి మరియు మండల విద్యాశాఖాధికారి, రామగుండం గారి ఆదేశాల మేరకు పాఠశాల భవన నిర్మాణం మరియు మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తయ్యే వరకు ప్రవేశాలు చేపట్టవద్దని సూచించినప్పటికీ, యాజమాన్యం ప్రవేశాలు మరియు ప్రచార కార్యక్రమాలను కొనసాగించినట్లు సమాచారం.ఇలాంటి చర్యలు తల్లిదండ్రులు, విద్యార్థులను తప్పుదారి పట్టించే అవకాశం ఉండటంతో పాటు విద్యాశాఖ నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతున్నందున విద్యాశాఖ ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది.క్రింది అంశాలపై మూడు రోజులలోగా తమ వివరణ సమర్పించాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు: "సీబీఎస్ఈ స్కూల్" మరియు "ఇంటర్నేషనల్ స్కూల్"గా అనధికారికంగా ప్రచారం చేయడం. పాఠశాల భవనం మరియు మౌలిక వసతులు పూర్తికాకముందే ప్రవేశాలు చేపట్టడం. విద్యాశాఖ అధికారుల ఆదేశాలను పాటించకపోవడం. ప్రకటనలు మరియు ప్రచార కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులను, ప్రజలను తప్పుదారి పట్టించడం.అలాగే, విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించినందుకు పాఠశాల గుర్తింపు/ప్రారంభ అనుమతిని ఎందుకు రద్దు చేయకూడదో, పాఠశాల మూసివేతతో సహా తదుపరి చర్యలు ఎందుకు చేపట్టకూడదో వివరణ ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ప్రయోజనాల పరిరక్షణకు విద్యాశాఖ కట్టుబడి ఉందని, అన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం పనిచేయాలని ఈ సందర్భంగా విద్యాశాఖ స్పష్టం చేసింది.

# అంగన్వాడి బాట"కార్యక్రమం పన్నూర్ గ్రామంలో ఘనంగా నిర్వహణ

**సర్పంచ్ చిందం మహేష్,ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి చేతుల మీదుగా**

**చిన్నారులకు యూనిఫాంల పంపిణీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**



పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం,పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"అంగన్వాడి బాట"కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్యను అభ్యసిస్తున్న చిన్నారి విద్యార్థులకు నూతన స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్,ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి చిన్నారులకు యూనిఫాంలను అందజేసి వారి భవిష్యత్తుకు శు భాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ**



అంగన్వాడి బాట"చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య,పౌష్టికాహారం,ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్య పట్ల ఆసక్తిని మరింత పెంచుతాయని పేర్కొన్నారు.ప్రతి తల్లి తన పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐదేళ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు.గ్రామాల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతానికి పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చేతి రాజ్యలక్ష్మి,మంజుల,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు,మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయము ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్ జూన్ 01 గాండీవం**

నారాయణఖేడ్ మండలములోని మరియు నిజాంపేట్ మండలములోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి ముఖాల్లో ఆనందం నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరిధిలోని మునిగేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన లబ్ధిదారులు సభావత్ ఫన్నీ భాయి (తండ్రి: లక్ష్మణ్ నాయక్) కైరునిస (భర్త: మసూద్)ఎదూదేకుల రేష్మ (భర్త: హైమద్) అలాగే బాల్కంచెల్క తాండ పంచాయతీ పరిధిలోని రామచందర్ నాయక్ తాండ కి చెందిన లబ్ధిదారులు మూడ్ శారద భర్త రాందాస్ మూడ్ శోభా బాయి భర్త బాబు వైభవంగా నిర్వహించుకున్న తమ నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల శుభకార్యాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని, రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: అర్హులైన ప్రతి పేదవానికి సొంత ఇల్లుండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది. లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించేలా అన్ని వసతులతో కూడిన ఇళ్లను అందిస్తున్నాము. నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

**ఆర్మూర్, గాండీవం, జూన్ 1:-**

మదన్ పల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో సోమవారం మెఘవత్ లచ్చయ్య, మెఘవత్ తరుణ్, శెరియల శోభా, నెనవత్ గంగు, కడుదురం శ్రీకాంత్ లకు సీఎం సహాయనిధి చెక్కులను బిజెపి నాయకులు పంపిణీ చేశారు. బిజెపి నేతలు ఎంపిటీసి గోవురు ఓడ్డేన్న, దోడ్ల సతీష్, కుమ్మరి గంగాధర్, చౌడ లక్ష్మణ్, గోవురి శేఖర్, బాయ్ కాడి హనుమాండ్లు, దోడ్ల శ్రీనివాస్, కేతవత్ రాములు, కేతవత్ బాబు తదితర బిజెపి కార్యకర్తలు బాధిత కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.




# సింగరేణిలో డిపెండెంట్‌లకు నియామక పత్రాలు ఇవ్వాలని

**జూన్ 3న అర్జీవన్ జి.ఎం కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి**

**ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పిలుపు**

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**



సింగరేణిలో డిపెండెంట్‌లకు ఉద్యోగాల ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూన్ 3న ఉదయం 10 గంటలకు అర్జీవన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి లిరంగు శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో కారుణ్య ప్రాతిపదికన అనర్హులుగా ప్రకటించబడిన ఉద్యోగుల యొక్క 400 మందికి పైగా ఆధారపడిన పిల్లలు ఇప్పటికీ ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఇంతవరకు నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని పేర్కొన్నారు. నిరుద్యోగం కారణంగా వారి కుటుంబాలు గత రెండేళ్లుగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, డిపెండెంట్‌లు త్వరిత నియామకం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. డిపెండెంట్‌ల సమస్యను దృష్టిలో పెట్టుకొని గుర్తింపు సంఘం ఏఐటియుసి సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి యాజమాన్యానికి మెమోరాండం అందజేయాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు.కనుక డిపెండెంట్‌లు అందరూ జూన్ 3న ఉదయం 10 గంటలకు అర్జీవన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రంగు శ్రీను కోరారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకంజూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు

### -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, గాండీవం దినపత్రిక జూన్ 1:--**

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 12 వరకు జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పర్యావరణ అవగాహన, ప్రకృతి సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అటవీ శాఖ అధికారితో కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్ కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యా సంస్థలలో క్విజ్ పోటీలు, పర్యావరణ అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ అవగాహన సదస్సులు, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వనమహోత్సవం, అధిక సాంద్రతతో మిశ్రమ మొక్కల నాటకం, గృహావసర మొక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే మంజీరా వన్యప్రాణి అభయారణ్యం, కమలాపూర్ సరస్సు ప్రాంతాల్లో ప్రకృతి సందర్శన కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా పర్యావరణ హిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో విస్తృత స్థాయిలో మొక్కల నాటడం, అటవీ అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మంజీరా పర్యావరణ విద్యా కేంద్రం, అటవీ నర్సరీ, వన దర్శిని కేంద్రాలకు ఎక్స్‌పోజర్ విజిట్లు నిర్వహించి ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.జూన్ 12న జరిగే ముగింపు కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు సేవలందించిన స్వచ్ఛంద సంస్థలు,విద్యార్థులు, పాఠశాలలకు, వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతని,జిల్లాలో ప్రజలు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం కోసం కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలి

### జోగిపేట్ ఏరియా ఆసుపత్రి, తాలేల్మ, నేరేడిగుంట పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**సంగారెడ్డి, గాండీవం దినపత్రిక జూన్ 01:--**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. సోమవారం ఆమె జోగిపేట్ ఏరియా ఆసుపత్రితో పాటు తాలేల్మ, నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు.



## ఆందోల్ నియోజకవర్గం మంత్రి పర్యటన

**సంగారెడ్డి జిల్లా గాండీవం ప్రతినిధి జూన్ 1**

పర్యటనలో భాగంగా జోగిపేట నర్సింగ్ కాలేజ్, కాలేజీ హాస్టల్ భవనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సింగ్ కాలేజీ, హాస్టల్ లను త్వరలో ప్రారంభించేందుకు సివిల్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆవేశం.రాష్ట్రంలో నర్సింగ్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం.నర్సింగ్ విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నర్సింగ్ ఎడ్యుకేషన్ బలోపేతం చేస్తున్నామన్నారు .నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాలను పరిశీలించిన అనంతరం పలు సూచనలను చేశారు.అనంతరం నర్సింగ్ కాలేజీ విద్యార్థిని లతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# నూతన పార్కుల ఏర్పాటుతో ఆరోగ్యం -- ఆహ్లాదం

### 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా గాండివం ప్రతినిధి జూన్ 1**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల అయ్యాయని.. ప్రతి పార్కుని ప్రజల కోసం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు 2 కాలనీలలో ఒక కోటి 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి దోహదపడుతుందని తెలిపారు . పార్కులు పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషన్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డి ఈ కృష్ణవేణి,



యు బి డి మేనేజర్ విక్రమ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వేతనంలో కోత ప్రభుత్వ నియంతృత్వ పోకడ




### టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

**సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1**

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్య పథకం అమలు కోసం ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలు, విధివిధానాలు విడుదల చేయకుండా ప్రభుత్వం ఏకపక్షంగా, ఉద్యోగులకు కనీసం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మే నెల వేతనం నుండి 1.5 శాతం కోత విధించినందుకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ సంగారెడ్డిలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించనైనది. ఈ నిరసన ప్రదర్శనుద్దేశించి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ లు మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పేరిట మే నెల వేతనం నుండి 1.5% కోత విధించడం సరికాదు, స్కీం గురించి ఎలాంటి నిబంధనలు రూపొందించకుండా, నేరుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల మూలవేతనం నుండి 1.5 శాతం ప్రభుత్వం కోత విధించడం సరైన విధానం కాదని, ఆరోగ్య పథకాన్ని అన్ని రకాలుగా తయారుచేసిన తర్వాతనే కొత విధించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆరోగ్య పథకం అమలు విధివిధానాలు, మార్గదర్శకాలు వెంటనే ప్రకటించాలని, ఈ పథకంలో చేరాలా, వద్దా అనే ఆప్షన్ ఇవ్వాలని కోరారు. హాస్పిటాళ్ల జాబితా ప్రకటించాలని, ఏయే వ్యాధులకు అవకాశముందో తెలుపాలని, ఆరోగ్య పథకం ద్వారా చికిత్స అమౌంట్ పరిమితి తెలియజేయాలని, భార్యాభర్తల విషయంలో ఇద్దరినుండి కాకుండ, ఒక్కరినుండే కోత విధించాలని, మూలవేతనం నుండి 1.5 శాతం కాకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సమానంగా కోత విధించాలని డిమాండ్ చేశారు. అలాగే వేతన సవరణ కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని ఫిట్మెంట్ అమలు చెయ్యాలని, పెండింగ్ 5 డీఏలు వెంటనే చెల్లించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం అందజేశారు.

**ఈ నిరసన ప్రదర్శనలో**

సీనియర్ ఉద్యమ నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు భూమి శ్రీనివాస్, కంరోద్దీన్, సంజీవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు చంద్ర ప్రకాష్, జగన్నాథం, బాణోత్ రవీందర్, అశోక్ కుమార్, శ్రీనివాసా చారి, మేకల శ్రీనివాస్, పుండరీకం, సంతోష్ కుమార్, నర్సింలు, కిష్టయ్య, నిర్మల, మాధురి, లావన్య, సామెల్, మోహిజోద్దీన్, శ్రీధర్, తుకారం, చంద్రమోహన్, ఆదిరాజు, ఏకానంద్, రాములు, మల్లప్ప, నర్సింలు, అజిమ్, సిరాజ్, చంద్ర శేఖర్ గౌడ్, చంద్రమోహన్, సిద్దేశ్వర్, నాగరాజు, కృష్ణ, ఫారూఖ్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఆలూర్ డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

**ఆలూర్ జూన్ 1 గాండివం**

ఆలూర్ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రవీణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు దర్పల్లి మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఆలూర్‌కు వచ్చారు.ఈ సందర్భంగా ఆలూర్ తహసీల్దార్ రమేష్, ఆర్ఐ అరవింద్ ఆధ్వర్యంలో ప్రవీణ్ కుమార్‌కు స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఆర్ ఐ అరవింద్, రెవెన్యూ శాఖ అధికారులు శ్రీజ, శ్రీవాణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలు

**సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండల్ జూన్ 01 గాండీవం :**

పుల్కల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగుతుంది ఇట్టి పథకంలో పనిచేసే కూలీలకు దినసరి 300. రూపాయలు చెల్లించాలి.కానీ అది ఎక్కడ అమలు కావడం లేదు.ఏదో నామమాత్రపు ఒక్కో కూలికి దినసరి కూలి 260.280 రూపాయలు రావడం ఎంతవరకు సమంజసం అని కూలీలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు ఎర్రటి ఎండలో పనిచేసినప్పటికీ కనీసం పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యం టెంటు వంటి సదుపాయాలు లేకపోవడంతో కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా పనిచేసి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తమ డబ్బులు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.తమ రెక్కాడితే కానీ డొక్కనిండని నిరుపేదలు బిక్కు బిక్కుమంటూ తాము కష్టం చేసిన డబ్బుల కోసం ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్నారు.కావున సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేసి నిరుపేదలను ఆదుకోవాలని పలు గ్రామాల ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.



## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.

**(సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1)**



శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి 30 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## తారా కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1**

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు.ఎక్కువగా పొగాకు వాడకములో ప్రపంచ దేశాలలో భారతదేశంలో ఒకటని, యువత పొగాకు దాని పదార్థాలను ఉపయోగించి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. ధూమపానం మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, ప్రధానంగా ధూమపానం చేసేవారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే వారికి కూడా క్యాన్సర్ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపినారు. పొగాకు ఉత్పత్తులను అమ్మిన, కొన్న నేరమని తెలిపినారు. నేటి యువత ధూమపానము, మద్యపానము బారిన పడకుండా జాగ్రత్త పడాలని ,అప్పుడే ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉండటమే కాక మానసికంగా మరియు శారీరకంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు . ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పొగాకు వాడకానికి సంబంధించి అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో కల్వచర్లలో 'స్వచ్ఛ గావ్' అవగాహన సదస్సు

## పరిశుభ్రమైన గ్రామంతోనే ఆరోగ్యకరమైన సమాజం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ,పర్యావరణ సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ గావ్ - సురక్షిత జలవాయు (ఎస్ జీ ఎస్ జె) ప్రచార కార్యక్రమం-2026" సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఈ ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రామగిరి మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) సమ్మిరెడ్డి మాట్లాడుతూ.గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ అనేది అత్యంత కీలకమైన అంశమని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారం "ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు -2026" ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు.పర్యావరణ పరిరక్షణ,ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు జారీ చేసిన వివిధ ఆదేశాలు,నిబంధనలను ఆయన ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కూలంకషంగా వివరించారు.ఇళ్ల ల నుండి వెలువడే తడి,పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం,ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం ద్వారానే గ్రామాలు రోగాల బారి నుంచి తప్పుకుంటాయని ఆయన స్పష్టం చేశారు.

**సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ**

'పరిశుభ్రమైన గ్రామం--ఆరోగ్యకరమైన సమాజం'అనే లక్ష్యంతో కల్వచర్ల గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను




నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కేవలం పంచాయతీ సిబ్బంది విధి మాత్రమే కాదని,ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని అన్నారు.ఈ సదస్సులో వార్డు సభ్యులు మల్యాల పద్మ, రేండ్ల కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,గ్రామ అంగన్వాడీ టీచర్లు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా మార్చుకుంటామని ఈ సందర్భంగా ప్రజలు ప్రతినబూనారు.

# ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు సిద్ధం చేయాలి



ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలి

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లో పర్యటించిన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ,సెకండరీ నర్సరీలను,ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి ప్రభుత్వ



భూములను,నిర్మాణానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్,రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయాలని సూచించారు.గత సంవత్సరం 40 వేల మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు,వాటిని తిరిగి తీసుకువస్తున్నట్లు అధికారులు వివరించారు.ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలపగా,1,000 ఎకరాలకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ర్యాకల్ దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్,మండలంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్,ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు ఎస్.మహేష్,జ్యోతి,తిరుమల ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్‌కర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేతనంలో కోత ప్రభుత్వ నియంతృత్వ పోకడ

## టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

**తెలంగాణ గాండీవం దినపత్రిక జూన్ 1)**

500 సర్క్యులేషన్ కాదు కదా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆరోగ్య పథకం అమలు కోసం ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలు, విధివిధానాలు విడుదల చేయకుండా ప్రభుత్వం ఏకపక్షంగా, ఉద్యోగులకు కనీసం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మే నెల వేతనం నుండి 1.5 శాతం కోత విధించినందుకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ సంగారెడ్డిలో కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించనైనది. ఈ నిరసన ప్రదర్శనుద్దేశించి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ లు మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పేరిట మే నెల వేతనం నుండి 1.5% కోత విధించడం సరికాదు, స్కీం గురించి ఎలాంటి నిబంధనలు రూపొందించకుండా, నేరుగా ఉద్యోగ, ఉపాధ్యాయుల మూలవేతనం నుండి 1.5 శాతం ప్రభుత్వం కోత విధించడం సరైన విధానం కాదని, ఆరోగ్య పథకాన్ని అన్ని రకాలుగా తయారుచేసిన తర్వాతనే కొత విధించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆరోగ్య పథకం అమలు విధివిధానాలు, మార్గదర్శకాలు వెంటనే ప్రకటించాలని, ఈ పథకంలో చేరాలా, వద్దా అనే ఆప్షన్ ఇవ్వాలని కోరారు. హాస్పిటాళ్ల జాబితా ప్రకటించాలని, ఏయే వ్యాధులకు అవకాశముందో తెలుపాలని, ఆరోగ్య పథకం ద్వారా చికిత్స అమౌంట్ పరిమితి తెలియజేయాలని, భార్యాభర్తల విషయంలో ఇద్దరినుండి కాకుండ, ఒక్కరినుండే కోత విధించాలని, మూలవేతనం నుండి 1.5 శాతం కాకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సమానంగా కోత విధించాలని డిమాండ్ చేశారు. అలాగే వేతన సవరణ కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని ఫిట్మెంట్ అమలు చెయ్యాలని, పెండింగ్ 5 డీఏలు వెంటనే చెల్లించాలని, అన్ని




రకాల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం అందజేశారు.ఈ నిరసన ప్రదర్శనలో సీనియర్ ఉద్యమ నాయకులు రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు భూమి శ్రీనివాస్, కంరోద్దీన్, సంజీవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు చంద్ర ప్రకాష్, జగన్నాథం, బాణోత్ రవీందర్, అశోక్ కుమార్, శ్రీనివాసా చారి, మేకల శ్రీనివాస్, పుండరీకం, సంతోష్ కుమార్, నర్సింలు, కిష్టయ్య, నిర్మల, మాధురి, లావన్య, సామెల్, మోహిజోద్దీన్, శ్రీధర్, తుకారం, చంద్రమోహన్, ఆదిరాజు, ఏకానంద్, రాములు, మల్లప్ప, నర్సింలు, అజిమ్, సిరాజ్, చంద్ర శేఖర్ గౌడ్, చంద్రమోహన్, సిద్దేశ్వర్, నాగరాజు, కృష్ణ, ఫారూఖ్ మొదలగువారు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులు





తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు లక్ష్యం ఏర్పాటు చేసుకుని విద్యార్థులు కృషి చేయాలిఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నవలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక

**(సిద్దిపేట జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1 )**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామ పరిధిలోని శంకర్ నగర్ లో ఇటుక బట్టీల వద్ద అంతర్జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ శనిగరం సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య ఒరిస్సా కార్మిక పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు చిన్నారులకు తెలిపారు వారు మాట్లాడుతూ అంతర్జాతీయ బాల దినోత్సవ సందర్భంగా చిన్నారి బాల బాలికలకు అంతర్జాతీయ బాలల దినోత్సవం శుభాకాంక్షలు వారు తెలిపారు నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వారన్నారు రాజ్యాంగం ద్వారా విద్య హక్కు చట్టం 2009 ద్వారా ప్రతి విద్యార్థి ఈ రాష్ట్రమైనా ఏ ప్రాంతమైన విద్యను అభ్యసించాలని వారు అన్నారు నేటి బాలలే రేపటి భవిష్యత్తుకు పునాదులని దేశ అభివృద్ధిలో నాది కావాలని ఆయన పేర్కొన్నారు వలస కార్మికుల పిల్లల పట్ల శనిగరం సర్పంచి లింగంపల్లి లక్ష్మయ్య గారికి పౌష్టికాహారము వైద్య శిబిరాలు ప్రత్యేకంగా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ఆయన కు బాలల హక్కుల ప్రజా వేదిక నుండి సూచన చేశారు అలాంటి బాలల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వలస సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో బాలల హక్కుల ప్రజా వేదిక బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూల కోసం బాల్యవివాల నిర్మూలన కోసం గత రెండు దశాబ్దాలుగా మేము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు బాల్యంలో ఉన్న చిన్నారి పిల్లలకు పలక బలపంతో పాఠశాలకు పంపించాలి తల్లిదండ్రులు కోరారు విద్య ద్వారానే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు సమాజంలో ఉన్నతమైన వ్యక్తుల తయారు కావడానికి నేటి విద్యార్థులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థి దశలో విద్యార్థులు సమయాన్ని వృధా చేయవద్దని సెల్ ఫోన్లు ఎక్కువ చూడవద్దని విజ్ఞానం వికాసం ఉజ్వల భవిష్యత్తు కోసం విద్యార్థులు ఆలోచించాలని ఆయన అన్నారు తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు సమయస్ఫూర్తితో మెలగాలని మహనీయుల చరిత్ర పుస్తక పఠన చేయాలని విద్యార్థులు కోరారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలంగాణ సమాజానికి వారు తెలిపారు మరోసారి చిన్నారి బాల బాలికలకు అంతర్జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామ ఉపసర్పంచ్ పెరిక బుచ్చయ్య ఎస్ ఎస్ బి బ్రిక్స్ యజమాని గాజే సత్తయ్య శ్రీనివాస్ అజయ్ చిన్నారి బాలబాలికలు ఒరిస్సా కార్మికులు తదితరులు పాల్గొన్నారులి

# నేడే సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

కార్మికులు అధికారులు ఈ ప్రాంత వాసులంతా అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొనండి

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు సింగరేణి ఆధ్వర్యంలో జరిగే ప్రణాళికను ప్రకటించిన

ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్



**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

సింగరేణి యాజమాన్యం రామగుండం ఏరియా వన్ ఆధ్వర్యంలో "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను" పురస్కరించుకొని 02 జూన్ 2026 న స్థానిక గోదావరికళా ప్రాంగణం, జియం కాలని గ్రౌండ్ నందు వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించబడును..02. జూన్ 2026న ఉదయం జియం ఆఫీసు నందు ఉదయం. 8.30 గంటలకు నందు జెండా ఆవిష్కరణ, 9.00 గంటలకు "తెలంగాణా రన్" జియం ఆఫీసు నుండి నిర్వహించబడును. జియం ఆఫీస్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి మాల ఆవిష్కరణ నిర్వహించబడును గ గోదావరికళా ప్రాంగణం, జియం కాలని గ్రౌండ్ సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ రకాల ఆహార తినుబండరాల స్టాల్స్, తెలంగాణ రుచుల వంటిణల స్టాల్స్ ప్రారంభోత్సవము, బహుమతుల ప్రదానోత్సవం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ప్రముఖ కళాకారులచే ధూం ధాం మరియు కనుల విందు చేసే "తెలంగాణ కల్చరల్ షో", పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించబడును.లి ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు మరియు పురజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆహ్వానిస్తున్నారు

# తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు టి. జి.ఎస్. ఆర్.టి.సి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ..

## తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2 తేదీన

## ఆపాయింటెడ్ డే ప్రకటించాలని కోరుతూ.

## గోదావరిఖని డిపో ఆర్టీసీ కార్మికుల నిరసనలు

**. ద్వారకా నగర్ జూన్ 01 గాండీవం**

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు టీజీఎస్ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన అపాయింట్మెంట్ డే ప్రకటించాలని కోరుతూ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో మొదటి బస్సు నుంచి ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరుగుతుందని గోదావరిఖని డిపో ఆర్టీసీ కార్మిక నాయకులు తెలిపారు ఆధ్వర్యంలో మొదటి బస్సు నుంచి ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేయడం జరుగుతుందనీ గోదావరిఖని బస్ డిపో యూనియన్ అధ్యక్షులు జిపి ప్రసాద్ కార్యదర్శి కేకే రెడ్డి జాయింట్ సెక్రెటరీ కే శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ కట్ల రమేష్ తో పాటుగా దాదాపు 50 మంది మహిళ ఇతర కార్మికులు తెలిపారు




# కార్మిక హక్కుల కోసం ఏ ఐ సి డబ్ల్యూ ఎఫ్ సమావేశం విజయవంతం చేద్దాం

ఏఐసీడబ్ల్యూఎఫ్.వర్కింగ్ కమిటీ సమావేశాల గోడ పోస్టర్ ఆవిష్కరణ

తుమ్మల రాజారెడ్డి సిఐటియురాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ద్వారకా నగర్ జూన్ 01 గాండీవం**

అర్జున్ పరిధిలోని ఓ సి పి 5 లో, 9 గంటలకు ఏరియా వర్క్ షాప్ లో, పిట్ కార్యదర్శి ఈద వెంకటేశ్వర్లు అధ్యక్షతన గేటు మీటింగ్లు జరిగింది, ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల రాజారెడ్డి గారు మాట్లాడుతూ... ఈనెల 13, 14 తేదీలలో ఏఐసిడబ్ల్యూఎఫ్ వర్కింగ్ కమిటీ సమావేశాలు మన గోదావరిఖనిలో నిర్వహిస్తున్నామని ఈ సమావేశాలు విజయవంతం కోసం సింగరేణి కార్మిక సోదరులందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు, బొగ్గు గని కార్మికులకు 2026 ఏడో నెల నుంచి 12వ వేతన ఒప్పందం అమలు అమలు కావలసి ఉందని, ఇప్పటివరకు 12వ వేతన ఒప్పందం జేపీసీసీఐ కమిటీని ప్రభుత్వ యజమాన్యాలు ఏర్పాటు చేయలేదని, తక్షణమే ఏర్పాటు చేసి 12వ వేతన ఒప్పందం అమలుకు సంబంధించిన చర్చలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ల అడ్డంకులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అణిచివేత ధోరణి, మరోపక్క దేశంలోని మన తెలంగాణలోని కొత్త బొగ్గు బ్లాక్ లను ఈవేళ ద్వారా గుత్తా పెట్టుబడిదారులకు కట్ట పెడుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలు బొగ్గు పరిశ్రమ రక్షణ కోసం దేశవ్యాప్తంగా ఎనర్జీ సెక్టర్లన్నీ ఒకటై ఐక్య పోరాటంతో సమ్మె చేస్తే తప్ప కార్మికుల హక్కులు నిలబడే పరిస్థితి లేదన్నారు, బొగ్గు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికుల హక్కులు తదితర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వర్కింగ్ కమిటీ సమావేశాలలో చర్చించి పోరాట రూపకల్పన చేసి భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకుంటారని ఈ సమావేశాల విజయవంతం కోసం సింగరేణి గని కార్మికులందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు, అనంతరం వర్కింగ్ కమిటీ సమావేశాల గోడ పోస్టర్ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు... ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, అధ్యక్షులు వంగల శివరాం రెడ్డి, వాని గౌస్, ఈద వెంకటేశ్వర్లు, నంది నారాయణ, బాధ రవి, సంతోష్ కుమార్, బొడ్డుపల్లి రవి, గుగులోత్ రామకృష్ణ, బొద్దుల ఓదెలు, బండారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు...






# బైపాస్ కాలనీలో నీటి సమస్య పరిష్కారం

## కౌన్సిలర్ బాణపూర్ రాజు

**నారాయణఖేడ్ జూన్ 1 గాండీవం.**

నారాయణఖేడ్ పట్టణంలోని ఇందాత్ కాలనీలో తలెత్తిన నీటి సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బాణపూర్ రాజుకు తెలియజేశారు. సమస్యను వెంటనే గుర్తించిన కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టారు.దీంతో మున్సిపల్ నీటి సరఫరా మేనేజర్ దేవదాస్ ఆధ్వర్యంలో కాలనీలో నీటి సరఫరా నిర్వహించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి పంపిణీ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బాణపూర్ రాజు మాట్లాడుతూ.. ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సహకారంతో బైపాస్ కాలనీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామని తెలిపారు. సమస్య పరిష్కారానికి సహకరించిన మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం..

ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ..

ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు..

: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.

**రంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1**

సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ చేస్తూ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.



# ఆర్యవైశ్య రాష్ట్ర కార్యదర్శిగా. పెండ్యాల....

మహాసభలో అంచలంచెలుగా ఎదిగిన. పెండ్యాల..

అమరవాది చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న విజయ భాస్కర్..

**జూలూరుపాడు జూన్ 1 గాండీవం:**

ఆర్యవైశ్య మహాసభలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచెలుగా ఎదిగారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు గ్రామానికి చెందిన పెండ్యాల విజయభాస్కర్, గత మూడున్నర దశాబ్దాల క్రితం నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన ధారా రామ నరసింహం గారి ప్రోత్సాహంతో మహాసభలో సభ్యత్వం పొందారు నాటినుండి ఆర్యవైశ్య యువజన సంఘం మండల స్థాయి బాధ్యత నుండి జిల్లా యువజన సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. తర్వాత మండల ఆర్యవైశ్య మహాసభ లో పలు పదవులను నిర్వహించారు. తనకున్న అనుభవంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభలో వివిధ పదవులను చేపట్టారు. సుజాతనగర్ నియోజకవర్గ కన్వీనర్ గా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లాల విభజన అనంతరం జిల్లా మహాసభకు తొలి కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం జిల్లా ఆర్యవైశ్య మహాసభకు గౌరవాధ్యక్షులుగా పని చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కార్యవర్గంలో కార్యవర్గ సభ్యులుగా పని చేశారు. జిల్లాలో గత నాలుగు పర్యాయలుగా జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లో కీలకపాత్రను పోషించి తన ప్రత్యేక తను చాటుకుని పలువురి మన్ననలను పొందారు. తన వంతు కర్తవ్యం గా పలు సేవా కార్యక్రమాలను నిర్వహింపజేసి ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి సభ్యత్వ నమోదుకు చేస్తున్న కృషిని గుర్తించిన ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రస్తుత కార్యవర్గంలో కార్యదర్శిగా నియమింపజేసి నేడు హైదరాబాదులోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ తనను కార్యదర్శిగా నియమింపజేసిన రాష్ట్ర అధ్యక్షులు మరవాది లక్ష్మీనారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.



# మార్డి,బీబీపేట్ గ్రామాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ జూన్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మార్డి మరియు బీబీపేట్ గ్రామాల్లో ఈరోజు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా ఉండేందుకే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జొన్నలకు క్వింటాలుకు రూ. 3,699 మద్దతు ధర కల్పిస్తోందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో సొసైటీలలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవినీతి జరిగాయని మండిపడ్డారు. సొసైటీల నిర్వహణను పక్కనబెట్టి, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడటం వల్ల నాడు సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాలరాస్తూ, వారిని ఇబ్బందుల పాలు చేసిన నాటి పాలకుల తీరును ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని, ప్రతి గింజనూ మద్దతు ధరకే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు భరోసా ఇచ్చారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 1 ఒక ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే తీసుకున్నారు కానీ మా ప్రభుత్వంలో వచ్చిన నుండి నేను అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ జొన్నలు ఎకరాకు 20 క్వింటాలు తీసుకోవాలని కోరగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు 14 క్వింటాలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్లు,సొసైటీ చైర్మన్లు,డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మర్డి, బీబీపేట్ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మనిషి విలువ.. డబ్బు విలువ...

**తెలంగాణ గాండీవం దినపత్రిక జూన్ 1)**

సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండల్, రిపోర్టర్ సతీష్ కోర్మని జూన్ 01 గాండీవం: మనిషి మంచి తనం చూసి మర్యాద ఇచ్చే మనుషులు ఎప్పుడో చచ్చిపోయారు. ఇప్పుడు ఆస్తులు డబ్బులు ఉంటే అందరూ చుట్టాలే ఆత్మీయ మిత్రులందరికీ శుభోదయం. చెట్టు విలువ ఎండ కాలంలో తెలుస్తుంది.గురువు విలువ కష్టకాలంలో తెలుస్తుంది. దైవం విలువ ఆపదలో తెలుస్తుంది. స్నేహితుడి విలువ బాధలో తెలుస్తుంది.అందుకే ఉన్నప్పుడు దేనినైనా కాపాడు కోవాలి . పోటీ లేని గెలుపు కష్టపడకుండా వచ్చే డబ్బు నమ్మకశీ లేని బశీధశీ జీవితంలో ఎప్పటికీ తృప్తిని ఇవ్వవు. ఉన్నోడి ధైర్యం నువ్వే లేనోడి భయము నువ్వే ఈ ప్రపంచాన్ని ఏలేది నువ్వే మనిషి జీవితం మొదలు నీతోనే... అశీతము నీతోనే అదే డబ్బు,మనిషి ఉన్నత స్థాయికి ఎదగాలశీటె నువ్వే మనిషికి ఏమీ లేకుశీడా చూపెట్టాలన్నా నువ్వే అదే డబ్బు మహిమ మిత్రమా...!!!

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న. సర్పంచ్ కొర్సా రమేష్...

**జూలూరుపాడు జూన్ 1 గాండీవం:**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తలపెట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా వైరా నియోజకవర్గం.జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను సామూహిక గృహప్రవేశాలలో భాగంగా అనంతారం గ్రామంలో సర్పంచ్ కొర్సా రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు ప్రారంభించిన సర్పంచ్ రమేష్. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శైలజ, ఉప సర్పంచ్ కుంజా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు, బండారు తిరుమలరావు, గణప శ్రీకాంత్, గ్రామ దీపిక రేపాల లక్ష్మి, వివో అధ్యక్షురాలు మలకం శిరీష, వార్డు నెంబర్లు బండారు అమల, ఇర్పా సునీత, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పోగుల బాలకృష్ణ, బండారు నాగేశ్వరరావు, సానం.రవి, తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లో ఆర్యవైశ్య మహిళల పూజలు

## -అధికమాసం సందర్భంగా దేవాలయాల సందర్శన

**దేవరకద్ర, జూన్ 1 గాండీవం:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు సోమవారం హైదరాబాద్ బాదులోని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికమాసాన్ని పురస్కరించుకొని వారు ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లిని అలాగే ప్రత్యంగిరా దేవి, నిమిషాంబికా దేవి, అష్టలక్ష్మి దేవాలయం, కొత్తపేట అమ్మవారి లను వారు దర్శించుకున్నారు. జేష్ఠ అధికమాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు 33 అమ్మవార్లకు ఒడిబియ్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆయా దేవాలయాలను సందర్శించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. దేవరకద్ర జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి ఆధ్వర్యంలో దేవతామూర్తుల ఒడిబియ్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# పండుగ వాతావరణంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందజేసిన

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు


**(ఆంధ్రప్రదేశ్ గాండీవం దినపత్రిక జూన్ 1 )**



మొట్టమొదటి సారిగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందించిన ఘనత అన్న నందమూరి తారక రామరావు మొదలుపెడితే నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 4000 రూపాయలకు పెంచి అందిస్తున్నారని అందులోను మన కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 36504 పింఛన్లు ఉండగా 16.07 కోట్లు అందిస్తున్నామని, లక్ష్మంపల్లి పంచాయతీలో 535 పింఛన్లు ఉండగా 23.77 లక్షలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు..శెట్టూరు మండలం యరబోరెపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విచ్చేయగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు..నేడు దేశంలోనే అత్యధికంగా పింఛన్లు అందిస్తున్నది మన రాష్ట్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పండుగ జరుగుతోందని అందులోను ముఖ్యమంత్రి సూచనలతో పింఛన్లు పంపిణీలో పాల్గొనడం నా అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..

# మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడి దారుణ హత్య

**తెలంగాణ గాండీవం దినపత్రిక జూన్ 1)**



అర్ధరాత్రి ఘటన పాతకక్ష్యలు, గంజాయి మత్తులో శ్రవణ్ అనే యువకుడిపై కత్తితో దాడి చేసిన నిఖిల్ తీవ్ర గాయాలపాలైన శ్రవణ్ ను గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మారేడ్ పల్లి పోలీసులు మృతుడు, నిందితుడు ఇద్దరి ఇళ్లు ఎదురెదురుగా ఉండడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు ఎప్పుడు గంజాయి మత్తులో నిఖిల్ అతడి స్నేహితులు ఉంటారని తెలిపిన స్థానికులు గంజాయి త్రాగి గొడవలు చేయవద్దని మందలించిన శ్రవణ్ తన తండ్రితో కలసి శ్రవణ్ డెకరేషన్ వర్క్ చేసేవాడిని స్థానికులు శ్రవణ్ పై నిఖిల్ తో పాటు మరో ముగ్గురు యువకులు దాడి చేసారని తెలిపిన స్థానికులు

# గ్రామాల అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో కీలకం

-- ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

ఎనుములపల్లి నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు

**పుట్టపర్తి, గాండీవం దినపత్రిక జూన్ 1:**

గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారి సౌకర్యాలు అత్యంత కీలకమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎనుములపల్లి నుంచి జాతీయ రహదారి వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారమని, మంచి రహదారులు ఉంటే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు బెస్త చలపతి ,ఉమాపతి, సుధాకర్ , భాస్కర్ రెడ్డి,లక్ష్మీనారాయ రెడీ ,రంగారెడ్డి రైతులు గ్రామస్థులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



Published from SANGAREDDY and Printed at SMILYS ONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY Editor: AT Rajarao, E.mail: arimishettiatrajarao640@gmail.com, Cell: 9948462690. PRGI TGTEL/25/A0888

# కోచింగ్ పేరుతో లక్షలకు లక్షలు వసూల్ చేస్తున్న సన్ రైజ్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## ఫైర్ సర్టిఫికెట్ లేకుండా, ఫైర్ ఎగ్జిట్ లేకుండా కళాశాల నిర్వహిస్తున్న సన్ రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**నంద్యాల గాండీవం దినపత్రిక జూన్ 1**

సన్ రైజ్ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ అనుమతులు రాలేదని మీడియా ద్వారా స్వయంగా వెల్లడించిన ఐ×జూ శంకర్ నాయక్ అయినా కూడా సన్ రైజ్ జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్నారంటే అధికారులు అంటే లెక్కలేని తనమా? ప్రభుత్వం అంటే చిన్న చూపాప్రభుత్వ అనుమతులు లేని, ఫైర్ సర్టిఫికెట్ లేని, శానిటేషన్ సర్టిఫికెట్ లేని, అధిక ఫీజులు వసూల్ చేస్తున్న సన్ రైజ్ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలనీ ప్రజా సమస్యల పరిస్కార వేదిక నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరాజ్ ధనుంజయ్ కి పిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షుడు పి.ఎర్రిస్వామి, నంద్యాల పట్టణ కార్యదర్శి ఉదయ్,నంద్యాల పట్టణ నాయకులు శ్రీను, చైతన్యనంద్యాల జిల్లాలో ఎక్కడ లేని విధంగా, విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అనుమతులు లేని సన్రైజ్ జూనియర్ కళాశాలను సీజ్ చేయకపోతే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమవుతాం జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి, నంద్యాల పట్టణ కార్యదర్శి ఉదయ్ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్నటువంటి సన్రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా కళాశాల నడుపుతూ, ముందస్తుగా అక్రమ అడ్మిషన్లు చేస్తూ, విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారన్నారు.ఒక జూనియర్ కళాశాల నిర్వహించాలంటే కావాల్సినటువంటి బిల్డింగుకు అవసరమైనటువంటి స్థలం లేకపోయినప్పటికీ, చిన్న బిల్డింగ్ లో కళాశాల బోర్డు పెట్టి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగ కోచింగ్ నిర్వహిస్తున్నామని చెప్పి విద్యార్థుల నుండి లక్ష నుంచి లక్ష యాభై వేలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు.అంతేకాకుండా సన్ రైజ్ జూనియర్ కళాశాలకు ఆటస్థలం లేదు, పార్కింగ్ స్థలం లేదు, ఇరుకిరుకు తరగతి గదుల ఏర్పాటు, పైన జూనియర్ కళాశాల కింద హాస్పిటల్ ఏ విధంగా కమర్షియల్ బిల్డింగ్ లో నిర్వహిస్తారని



వారన్నారు. అంతేకాకుండా గత పది రోజుల క్రితం స్వయంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ గారే నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్నటువంటి సన్రైజ్ జూనియర్ కళాశాలకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవు, వారు బోర్డులు తీసివేయాలి, అడ్మిషన్లు చేయరాదని మీడియా ముఖంగానే తెలియజేసినప్పటికీ సన్ రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యంకు అధికారులు అంటే లెక్క లేకుండా, ప్రభుత్వం అంటే భయం లేకుండా సన్రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యం అక్రమంగా, దౌర్జన్యంగా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల నుంచి లక్షలకు లక్షలు వసూలు చేస్తున్నారని కావున ఆ కళాశాలను సీజ్ చేయాలని ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. తక్షణమే సన్రైజ్ జూనియర్ కళాశాలపై విచారణ చేపట్టి సీజ్ చేయకపోతే ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి, నంద్యాల పట్టణ కార్యదర్శి ఉదయ్ హెచ్చరించారు.లి

# ఆర్ ఎఫ్ సి ఎల్ మే 20 26 ఉత్పత్తిని ప్రకటించిన

## యూనిట్ హెడ్ జిందాల్

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**




ఆర్ ఎఫ్ సి ఎల్ అనేది నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ , ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ మరియు ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిసిన జాయింట్ వెంచర్ కంపెనీ. ఎన్ ఎఫ్ ఎల్ మరియు ఈ ఐ ఎల్ కు 26% వాటా ప్రతి ఒక్కరికి కలిగివుంది. ఎఫ్ సి ఐ ఎల్కు 11% వాటా కల్పించబడింది మరియు తెలంగాణ ప్రభుత్వానికి 11% వాటా ఉంది.ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయ్యే నిమ్ కోటెడ్ యూరియాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్గఢ్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము.మేఎ 2026లో ప్లాంట్ 107,883.45 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేసింది. దేనిలో 64,299.15 మెట్రిక్ టన్నులు తెలంగాణకు, 8,175.15 మెట్రిక్ టన్నులు ఆంధ్రప్రదేశ్కు, 11,305.26 మెట్రిక్ టన్నులు కర్ణాటకకు, 7,900.47 మెట్రిక్ టన్నులు తమిళనాడుకు, 8,291.07 మెట్రిక్ టన్నులు మహారాష్ట్రకు, మరియు 7,912.35 మెట్రిక్ టన్నులు ఛత్తీస్గఢ్కు సరఫరా చేయబడ్డాయి.ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ సి ఎల్ యూనిట్ హెడ్ 107,883.45 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులకు, ఉద్యోగులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. సంస్థకు మద్దతు ఇచ్చిన రాష్ట్ర, జిల్లా అధికారులు మరియు కేంద్ర ఎరువుల ఓ రసాయనాల శాఖకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్

## ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ జంగిలి పోచాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

పెద్దపల్లి జిల్లా,కమాన్ పూర్ మండలం,గుండారం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కమాన్ పూర్ నందు సోమవారం నాడు ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం తరపున సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఘనంగా పంపిణీ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు.

**ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ**

తెలంగాణ ప్రభుత్వం పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యను అందిస్తోందని కొనియాడారు.కేవలం విద్యే కాకుండా కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఉచిత పాఠ్యపుస్తకాలు,పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం,మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని గుర్తు చేశారు.విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.



**ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు మాట్లాడుతూ**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఎంతో మేలైన,ఉత్తమమైన విద్యను అందిస్తున్నాయని అన్నారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఇక్కడ ఉండటం విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు.విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రమశిక్షణను అలవర్చుకోవాలని,కష్టపడి చదివి తమ గ్రామానికి,కన్న తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ,కళాశాల లైబ్రేరియన్ నాగేష్లతో పాటు వివిధ విభాగాల అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు,మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనగామ జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించిన

## మూడవ వార్డ్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి...

**జనగామ గాండీవం దినపత్రిక జూన్ 1 :-**

గత 11 నెలలుగా జనగామ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మహేశ్వర్ రెడ్డి నిన్న గ్రేటర్ హైదరాబాద్ కు ట్రాన్స్ఫర్ అయినారు.ఈరోజు జనగామ మున్సిపల్ కార్యాలయంలో మూడవ వార్డ్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సేవలను కొనియాడి శాలువాతో సత్కరించారు... ఈసందర్భంగా మూడవ వార్డ్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి మాట్లాడుతూ జనగామ పట్టణంలో గత 11 నెలలుగా మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహించిన మహేశ్వర్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పౌర సేవలను సమర్థవంతంగా నిర్వహించారు.ఈకాలంలో 8 నెలల పాటు ప్రత్యేక అధికారి పరిపాలనలో పట్టణ ప్రజలకు కావలసిన సదుపాయాలను స్పెషల్ ఆఫీసర్ తో చేయించారు. గత నాలుగు నెలలుగా మున్సిపల్ పాలకమండలి ఏర్పడ్డ తర్వాత పాలక పక్షాన్ని ప్రతిపక్షాన్ని సమన్వయం చేసుకుంటూ ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ ప్రజా పాలన 99 రోజుల పట్టణ ప్రణాళిక కార్యక్రమాలను అనేకం సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. మామూడో వార్డు జనగామ పట్టణానికి శివారు ప్రాంతంగా ఉండడం ఇక్కడ మౌలిక సౌకర్యమైన రోడ్లు వీధి దీపాలు మురికి కాలువలు సరిగా లేకపోవడం వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయిన సందర్భంగా తక్షణం స్పందించారు.అలాగే మా వార్డులో మూడు పర్యాయాలు క్షేత్రస్థాయిలో పర్యటించి తాత్కాలిక పరిష్కారాలు చేశారు. సిబ్బందికి దిశా నిర్దేశం చేశారని వారి సేవలను కొనియాడారు.....




# ఆర్య కటిక కుల బంధువుల ఐక్యత వర్ధిల్లాలి

**( జహీరాబాద్ గాండీవం దినపత్రిక జూన్ 1 )**

ఆర్య కటిక 2026 అధ్యక్ష ఎన్నికల్లో 4 45 భారీ మెజార్టీతో గెలుపొందారు మొగులాజి (రాజు) దాదా గారు విజయం సాధించారు ఈ సందర్భంగా వారికి మన ఆర్య కటిక సంఘము నుండి జహీరాబాద్ సంఘం తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాము



# జుక్కల్ బి ఆర్ స్ పార్టీ సభ్యత్వ నమోదు

**తెలంగాణ జూన్ 01 గాండీవం**

జుక్కల్ బి ఆర్ స్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ఎస్ ఐ ఆర్ సన్నాహక సమావేశం జుక్కల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ హనుమంతు షిండే గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బాల్కొండ మీూూ వేముల ప్రశాంత్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇంచార్జి మాజీ మీూజ ఎ+ గౌడ్ గారు మరియు మాజీ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గారు, జజాల సురేందర్ గారు, బిగాల గణేష్ గుప్త గారు, జుక్కల్ నియోజకవర్గం దీ=ూ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ మఠం బిక్షపతి గారు మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన"మెగా డియస్సి కాదు దగా డియస్సి" అనే నినాదాలతో హోరెత్తించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం.లిబి

**విజయనగరం జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెద్దలు, మాజీ మంత్రి వర్యులు, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్న సూచనలు మేరకు యువజన విభాగం ఆద్వర్యంలో డా. బొత్సా అనూష అక్క సమన్వయంతో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన"మెగా డియస్సి కాదు దగా డియస్సి" అనే నిరసన కార్యక్రమంలో పాల్గొని నినాదాలతో హోరెత్తించిన వైసిపి పార్టీ విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలు యువజన విభాగం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, స్టూడెంట్ విభాగం సభ్యులు, సోషల్ మీడియా విభాగం, జిల్లా పరిధిలో ఉన్న ఎంపీపీలు, జెడ్పీటీసీలు వైస్ ఎంపీపీలు, డి.ఎస్.సి అభ్యర్ధులు,భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తశీగా నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు అల్లు అవినాష్, చీపురుపల్లి అసెంబ్లీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనువాస నాయుడు, పార్టీ నాయకులు కౌశిక్ కోలగట్ల శ్రావణి, చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు శోభా స్వాతి రాణి,నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు బద్దుకొండ ప్రదీప్ నాయుడు, వివిధ అనుబంధ విభాగాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.





# సంతమాగులూరు మండలం లోని పాత మాగులూరు సౌక శుభాగులు పచ్చికర్ర వ్యాపారి షేక్ సైదా

## దాదాపు 15 సంవత్సరముల నుంచి నిరుపేద యానాదులను పచ్చి చౌక శుభాగులు కర్రగొట్టే పనులకు యానాదులుకు రోజు కూలీలు ఇస్తామని నమ్మించి తీసుకొచ్చుకుని నిత్యం అష్ట కష్టాలు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడు బాధితులు పి ఎన్ యానాది మహానాడు కమిటీ దృష్టికి తీసుకురావడం జరిగింది

**(ప్రకాశం జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1 )**

రాష్ట్ర అధ్యక్షులు చౌటూరు శ్రీనయ్య మాట్లాడుతూ సంతమాగులూరు పాత మాగులూరు కు చెందిన షేక్ సైదా అనే వ్యక్తి నిరుపేద యానాదులుచే రాత్రి పగులు ఎండా వాన వరదలు సమయం తేడా లేకుండా నిత్య వెట్టి చాకిరీ పనులు పిల్లలు పెద్దలు వృద్ధులు చేత చేయించుకుంటు యానాదులకు కూలీలు నెల జీతాలు ఇవ్వకుండా రోజువారి బత్యంతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ సొంత బంధువులు ఎవరన్నా చనిపోయినప్పుడు మరియు వారి సొంత గ్రామాలలో ప్రభుత్వ పథకాలు పక్క గృహాలకు పిల్లలకు అంగనవాడి పోషక ఆహారం గర్భిణీలకు పోషక ఆహారం అందనీయకుండా చేస్తూ సొంత గ్రామాలకు వెళ్ళనివ్వకుండా పిల్లలను స్కూలుకు విద్యకు దూరంగా ఉంచి పిల్లలు పెద్దలు వృద్ధులు చేత నిత్య వెట్టి చాకిరీ పనులు షేక్ సైదా చేయించుకుంటున్నారన్నారు పిల్లలు పెద్దలు అనారోగ్య కారణాలు కూడా హాస్పటల్కి వెళ్ళనివ్వకుండా మెడికల్ షాపుల్లో మందులు వాడమని జ్వరంతో ఉన్నప్పుడు పనులకు వెళ్ళకపోతే షేక్ సైదా అనుచరులతో నిరుపేద యానాదులను భయభ్రాంతులకు గురిచేస్తూ 1000 మరియు 2000 రూపాయలు ఇచ్చినప్పుడు చదువు రాని చదవలేని నిరుపేద యానాదులు అమాయకులు చేత తెల్ల కాగితాలు ప్రామిస్ సర్ నోట్లు బాండ్ పేపర్లో పలు పత్రాలపై వేలిముద్రలు సంతకాలు వేయించుకొని బాధితులును సొంత గ్రామాలకు వెళ్లాలంటే ఒక్కొక్కరు నాలుగు లక్షలు డబ్బులు కట్టి వెళ్ళాలి లేదంటే నేను చెప్పిన నిత్య వెట్టి చాకిరి పనులు చేయాలి అని వారిని భయభ్రాంతులకు చేస్తున్నారన్నారు పై విషయం పి ఎన్ యానాది మహానాడు కమిటీ దృష్టికి రావడంతో ప్రకాశం జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అనంతరం ఈ దినమున ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు నిరుపేద యానాదులపై జరుగుతున్నటువంటి దాడులు హత్యలు, హత్యాచారాలు నిత్య వెట్టి చాకిరి బానిసత్వాలు బంధించి హింసలకు గురి చేయడం జరుగుతుంది అని సంబంధిత అధికారులు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిరుపేదయానాధులను కాపాడాలని పి ఎన్ యానాది మహానాడు కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు అందులో భాగంగా రాష్ట్ర నాయకులు ఏకుల నిరంజన్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చలంచర్ల శీనమ్మ బాధితులు పాల్గొన్నారు




# ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం జూన్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలి

## జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలి

## జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**



ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జూన్ 30లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి,జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ (ముస్లింలు, క్రిస్టియన్,సిక్కు,బౌద్ధ,జైన్ మరియు పార్శీ) విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు మరియు పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2026 జనవరి 1 నుండి జూన్ 30,2026 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొందిన మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, అమెరికా,యూకే, ఆస్ట్రేలియా,కెనడా,సింగపూర్ ,ఫ్రాన్స్,జర్మనీ,జపాన్,న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని,మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని సూచించారు.అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు జూన్ 30,2026 సాయంత్రం 5:00 గంటల లోపు (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణఎపాస్.సిజిజి.జి ఓవి.ఐఎన్) వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జతల జిరాక్స్ ప్రతులను జూలై 31,2026 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ,పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.?ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో మరియు 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని,ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముందు కోతలు... తర్వాత మార్గదర్శకాలా?

**టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ**

**కేసముద్రం,జున్01,గాండీవం:**

ఉద్యోగ ఉపాధ్యాయుల నగదు రహిత ఆరోగ్య పథకం అమలుకు సంబంధించి పూర్తి స్థాయి మార్గదర్శకాలు,వీధి విధానాలు ప్రకటించకుండానే ఉపాధ్యాయులు,ఉద్యోగుల బేసిక్ పే నుండి 1.5 శాతం మొత్తాన్ని మినహాయించడం తీవ్ర అభ్యంతరకరం అని, సంఘాలతో చర్చించకుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా జీతాల్లో కోత విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ తీవ్రంగా విమర్శించారు.సోమవారం టిపిటిఎఫ్ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ తొందరపాటు వైఖరికి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘ మండలశాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ సర్వీస్ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటి కీలక ప్రక్రియలో కూడా ప్రభుత్వం తగిన సమయం ఇవ్వకుండా హడావుడి చేయడం వల్ల ఉపాధ్యాయులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వీస్ బుక్‌లలోని వివరాలను సక్రమంగా పరిశీలించి, లోపాలు లేకుండా అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ,గడువుల పేరుతో ఒత్తిడి తీసుకురావడం వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వాపోయారు.ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తల విషయంలో ప్రీమియం చెల్లింపులను ఇద్దరి నుంచి మినహాయించారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని,అలాగే ఇప్పటికే సీపీఎస్ విధానంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగ వర్గాలకు ఈ ఆరోగ్య శ్రీ లో అవకాశం ఇవ్వకుండా తీవ్ర అన్యాయానికి గురిచేస్తుందన్నారు.పథకం కింద ఏ ఆసుపత్రులు ఉన్నాయి ? ఏ వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉంటుంది? చికిత్స ఖర్చుల గరిష్ట పరిమితి ఎంత? క్యాష్‌లెస్ విధానం ఎలా అమలవుతుంది? వంటి కీలక అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేదని, కానీ ఉద్యోగుల నుంచి ముందుగానే డబ్బు వసూలు చేయడంపై చూపిన ఆసక్తి, వారికి పూర్తి సమాచారం అందించడంలో కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. సంఘాలతో సమగ్రంగా చర్చించడం ప్రభుత్వ బాధ్యత అని,క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, అమలులో ఉన్న లోపాలు,ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే విధాన నిర్ణయాలు తీసుకోవాలి కానీ ప్రభుత్వం చర్చలకు తావు ఇవ్వకుండా ప్రజాస్వామ్య పాలన పై, పారదర్శకతపై అనుమానాలు తలెత్తేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి తగిన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. నర్సింహరాజు,సీనియర్ నాయకులు బందెల రాజు, జిల్లా కౌన్సిలర్ ముదుగిరి సదయ్య,ఉపాధ్యక్షులు కొమ్ము రాజేందర్,కార్య దర్శులు జి.మోహన్ కృష్ణ, వీసం నర్సయ్య,బి.చందర్ ఆడిట్ సెల్ కన్వీనర్ జి. శ్రీనివాస్,రిటైర్డ్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలి

**కేసముద్రం,జూన్01,గాండీవం**

ఎంసిపి ఐయు పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అదేవిధంగా నిత్యవసర సరుకుల ధరలను అరికట్టాలని కోరుతూ కేసముద్రం మండలం తహసిల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేసి ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము పెంచినటువంటి పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల మూలంగా పేద ప్రజల మీద తీవ్రమైన భారం పడిందని అన్నారు.నిత్యవసర సరుకుల ధరలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఆయన కోరారు.ఒకవైపు నిరుద్యోగం,ఆకలి చావులు, ఆత్మహత్యలుపెరిగిపోతున్నాయని అన్నారు.ప్రజా ఉద్యమాలు తీవ్రం కాకముందే పెంచిన ధరలను తగ్గించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి సూరయ్య, సింగిరెడ్డి కర్ణాకర్,ముదురు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌టీపీసీ రామగుండం బాలిక సాధికారత శిబిరంలో పర్యావరణ చిత్రలేఖన పోటీలు

**విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం**

**కళ లకు వయసుతో ప్రమేయం లేదని ముందుకు వచ్చిన బాల బాలికలు**

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

రామగుండం ఎన్‌టీపీసీ వారి సౌజన్యంతో నిర్వహించబడుతున్న బాలిక సాధికారత మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై చిత్రలేఖన డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మరియు నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "99 రోజులు -- ప్లాస్టిక్ అలవాటును వదిలించుకోండి" పర్యావరణ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు ప్లాస్టిక్ కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ, హరితహారం, వృక్షారోపణ మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన కల్పించారు.డ్రాయింగ్ పోటీలలో విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు అంశాలపై అద్భుతమైన చిత్రాలను రూపొందించి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన 10 మంది విజేతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి శ్రీమతి కనక జ్యోతి గారు, పెద్దపల్లి జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్ గారు, జి ఈ ఎం 2026 ప్రోగ్రాం కోఆర్డినేటర్ కార్తీక్ రెడ్డి అలాగే క్రాఫ్ట్ మరియు డ్రాయింగ్ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు.అధికారులు మాట్లాడుతూ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రకృతి సంపదను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థినులు, శిక్షకులు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ఫోటో క్యాప్షన్: ఎన్‌టీపీసీ రామగుండం బాలిక సాధికారత మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పర్యావరణ చిత్రలేఖన పోటీల విజేతలకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు.



# రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ లో అపురూపమైన వేడుక


**మూడు దశాబ్దాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం**

**పూర్వ విద్యార్థులందరూ ఒకే చోటికి చేరడంతో పాఠశాలలో పండుగ వాతావరణం**

**పలకరింపులతో షేక్ హ్యాండ్లతో ఆలింగణాలతో దద్దరిల్లిన సంతోష వాతావరణం**

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

పెద్దపల్లి జిల్లా రామగుండం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణ పూర్వ విద్యార్థుల కలయికతో అపురూపమైన వేడుకకు వేదిక అయింది దాదాపు మూడు దశాబ్దాల క్రితం 1995–1996 విద్యాసంవత్సరంలో ఇక్కడ పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి, "ఆత్మీయ సమ్మేళనం" పేరిట ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రాంతాలు వేరైనా, వృత్తులు వేరైనా... చిన్ననాటి స్నేహమే పరమావధిగా ఒకరి పిలుపుతో మరొకరు కదిలివచ్చిన నాటి మిత్రులు, సుదూర ప్రాంతాల నుండి సైతం ఈ వేడుకకు తరలివచ్చారు.భావోద్వేగాల మధ్య గురువందనం ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఎంతో కాలం తర్వాత తమ విద్యార్థులంతా బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజంలో స్థిరపడి, మళ్లీ ఇలా కలిసి గౌరవించడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందంటూ భావోద్వేగానికి లోనయ్యారు.చిన్ననాటి జ్ఞాపకాల నెమరువేత ఒకరినొకరు కౌగిలించుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ స్నేహితులు సందడి చేశారు. క్లాస్‌రూమ్ ముచ్చట్లు, ఆటపాటలు, పరీక్షల నాటి టెన్షన్లు, ఆనాటి అల్లరి పనులను గుర్తుచేసుకుంటూ మురిసిపోయారు. వయసు మళ్లినా, ఆ కాసేపు అందరూ మళ్లీ పాఠశాల నాటి బాల్య వయసులోకి వెళ్ళిపోయి ఆనందోత్సాహాల మధ్య గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో సెషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలు కేవలం సరదాగా కలవడమే కాకుండా, తాము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునేందుకు పూర్వ విద్యార్థులు ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నారు. రాబోయే రోజుల్లో




పాఠశాల మౌలిక వసతుల కల్పనకు, అలాగే ప్రస్తుతం చదువుకుంటున్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతుగా ఆర్థిక సాయం, సహాయ సహకారాలు అందించనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు.చివరిగా సహపంక్తి భోజనాలతో, మళ్లీ త్వరలోనే కలుసుకోవాలనే ఆకాంక్షతో, మధురమైన జ్ఞాపకాలను మూటగట్టుకుని పూర్వ విద్యార్థులు తిరుగుపయనమయ్యారు. ఈ కార్యక్రమంలో 1995–96 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు,తూండ్ల శ్రీనివాస్ పటేల్, ఉప్పరి లక్ష్మణ్,మంతెన శ్రీకాంత్,ముడారి శ్రీనివాస్, దావు మురళి మొహన్,డేగల తిరుపతి, ఓదెల రాజమొగిలి,సాదీక్ పాషా ,మల్లేష్, భాస్కర్, గంగారాం, బ్రహ్మము, సలీమ్, సుజాత, సునీత, ప్రసన్న లక్ష్మి, విజయ లక్ష్మి, ప్రభావతి, పద్మ ,వారి కుటుంబ సభ్యులు, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో దొంగతనం కేసులో ముగ్గురు నేరస్తులు అరెస్ట్






**సొంత బాబాయి ఇంటికే కన్నం వేసిన కేడి కిలాడి విజయ్**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**స్వాధీన పరుచుకున్న సొత్తు విలువ 31,48,000/- రూపాయలు**

**ఆర్మూర్, గాండీవం, జూన్ 1 :-**

ఆర్మూర్ పట్టణంలో జరిగిన భారీ దొంగతనం కేసులో ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. ముగ్గురు దొంగల అరెస్ట్ నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి ఏ1 -- విజయ్ అగర్వాల్ తండ్రి పేరు రాకేష్ కుమార్ అగర్వాల్, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: మార్వాడి, వృత్తి: వ్యాపారం, మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్. ఏ2 -- సల్మాన్ ఖాన్ అలియాస్ ఖలీలుల్ల తండ్రి పేరు మహమ్మద్ సర్వర్ ఖాన్, వయస్సు: 25 సం.లు, కులం: ముస్లిం, వృత్తి: టైల్స్ పని రోడ్ నెంబర్ .14, నందినగర్ బస్ స్టాప్, బంజారాహిల్స్, హైదరాబాద్. ఏ3 -- మంజల్ సాయి కుమార్ తండ్రి పేరు నాగేంద్ర, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: వడ్డెర, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇంటి నెంబర్. 8–2–293/50/ఏ, శ్రీ వేంకటేశ్వర నగర్, రోడ్డు నెంబర్ 14, బంజారాహిల్స్, హైదరాబాద్. ఏ4 -- శ్రీహరి లిపరారీలో ఉన్నాడురి

**నేరస్తుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు:**

01) తొమ్మిది బంగారం ముద్దలు, 580 గ్రాములు,02) బంగారం చైన్, 10 గ్రాములు, 03) రెండు వెండి లక్ష్మి బిళ్ళలు 300 గ్రాములు,04) వెండి ప్లేట్ – 50 గ్రాములు, 05) 19,33,000/– రూపాయల నగదు 06) 2 సెల్ ఫోన్లు.

**స్వాధీన పరుచుకున్న సొత్తు విలువ 31,48,000/– రూపాయలు.**

24 మే 2026 రోజున ఆర్మూర్ పట్టణంలో జరిగిన 41,31,500/– రూపాయల విలువైన బంగారం, వెండి మరియు నగదు చోరీ కేసులో పోలీసులు ఒక టీంను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా, సోమవారం అనగా తేది. 01.జూన్.2026 ఉదయం ఆర్మూర్ నగరంలోని బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్డు వద్ద కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉన్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే అట్టి బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్డు వద్దకు వెళ్లి తనిఖీ చేపట్టగా అక్కడ పైన తెలిపిన ముగ్గురు వ్యక్తులు ఒక బ్యాగును కలిగి ఉన్నారు. వారి తీరు అనుమానాస్పదంగా ఉండడంతో విచారణ చేయగా, అందులో ఆర్మూర్ నగరానికి చెందిన విజయ్ అగర్వాల్ అనే వ్యక్తి తన బాబాయ్ ఇంట్లో దొంగతనం చేయడానికి ఒక పథకం రచించి అట్టి పథకాన్ని అమలుపరచడానికి ముగ్గురు వ్యక్తులను కొంత డబ్బులకు బేరం కుదుర్చుకుని , ఆర్మూర్ నగరంలోని మహాలక్ష్మి కాలనీలో గల తన బాబాయ్ కుటుంబ సభ్యులు అందరూ వేములవాడ దేవస్థానానికి వెళ్లిన రోజు వారి ఇంట్లో సల్మాన్ ద్వారా పైన తెలిపిన విలువైన బంగారం వెండి మరియు నగదును దొంగతనం చేయించి, సోమవారం అట్టి దొంగిలించిన సొత్తును తీసుకోవడానికి ఆర్మూర్ లోని బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్డు వద్దకు రాగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇట్టి దొంగతనం చేసిన నగదులో నుండి సల్మాన్ తన అవసరాలకు 1,00,000/–, మంజల్ సాయి కుమార్ 83,500/– రూపాయలను తన అవసరాలకు వాడుకోగా, పరారీలో ఉన్న శ్రీహరి వద్ద 8,00,000/– వద్ద ఉన్నాయి. నిందితుడు విజయ్ అగర్వాల్ నుండి పోలీసులు పైన తెలిపిన సొత్తును స్వాధీన పరుచుకున్నారు. అయితే విజయ్ అగర్వాల్ గతంలో పలు కేసులలో నిందితుడిగా ఉండటంతో అతనిపై ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తెరిచారు. ఇట్టి కేసును చేదించడంలో జె. వెంకటేశ్వర్ రెడ్డి, ఎసిపి ఆర్మూర్, పి. సత్యనారయణ, ఇన్స్పెక్టర్, ఆర్మూర్ టౌన్, పి. డి. సాయినాథ్, ఇన్స్పెక్టర్, సి సి ఎస్ మరియు అతని టీం, అమరేంధర్, కిరణ్ కుమార్, సతీష్, అశోక్, అన్వేష్ లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య అభినందించి, ప్రశంసించారు.

## ఓటర్ వెరిఫికేషన్ ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ద్వంద్వ వైఖరి

**తెలంగాణ రాష్ట్రంలో ఓటు చోరీ తో కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలన**

**గత 20 సంవత్సరాలుగా చనిపోయిన, డబుల్ ఓట్లు, వివిధ జిల్లాలో ఉన్న ఓట్లు మార్పు కోసమే ఎస్ఐఆర్**

**క్షేత్రస్థాయిలో బిజెపి కార్యకర్తలు దగ్గర ఉండి ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలి**

**జమ్మికుంట, జూన్ 01, గాండీవం :**



భారతదేశంలో రాజ్యాంగ బద్ధంగా ఇప్పటివరకు 11 సార్ల ఎస్ఐఆర్ ని నిర్వహించిందని. ఇది 12వ సారీ అని.. ఇప్పుడేం కొత్తగా బిజెపి ప్రభుత్వం నిర్వహిస్తలేదని. ఇది బిజెపికి సంబంధం లేదని కేంద్ర ఎన్నికల కమిషనర్ నిర్వహిస్తుందని. అలాంటి కార్యక్రమాన్ని వ్యతిరేకించడం వారి కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి ఎక్కడ బయటపడుతుందని ఆ పార్టీలు అనవసరంగా రాదంతం చేస్తున్నాయి, డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు ప్రతి పోలింగ్ బూతు లో 50 నుంచి 100 వరకు ఉన్నాయని. అలాంటి వాటిని మార్చే తప్పేమిటని 2012 ఓటు వేసిన వారి ప్రతిపాదికంగా నమోదు ప్రక్రియని (మ్యాప్ ద్వారా) ఇంటింటికి నిర్వహిస్తారని. అందులో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అందరూ నాయకులు కూడా వారి, వారి వార్డులలో ఉన్నారని. వారికి కూడా ఓట్ల సవరణ చేయాలని ఉన్నప్పటికీ పై నాయకత్వం మాత్రమే దీనిని వ్యతిరేకిస్తుందని వారున్నారని జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల రాజేందర్ బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీడియా సమావేశంలో తెలిపారు.

## 23 వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ

**(సదాశివపేట టౌన్ రిపోర్టర్ గాండీవం తెలుగు దినపత్రిక జూన్ 1)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ ఈరోజు 23వ వార్డులో చేయడం జరిగింది ముందుగా గ్రూప్ మహిళలకు అందించి మిగతావారు కూడా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా విచ్చేసిన మహిళలందరికీ పేరుపేరునా నమస్సుమాంజలి ఈ కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ ప్రియ భరత్ గారి ఆధ్వర్యంలో జరిగింది ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం ప్రతి ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము



## కాల్వ శ్రీరాంపూర్ నూతన ఎంపీడీవోగా ఎన్. దివ్యదర్శన్ రావు బాధ్యతలు స్వీకరణ

**కాల్వ శ్రీరాంపూర్, జూన్ 01, గాండీవం :**



కాల్వ శ్రీరాంపూర్ మండల అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) ఎన్. దివ్యదర్శన్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మండలంలో ఎంపీడీవోగా పనిచేసిన కె. రామ్మోహన్ చారి బదిలీపై కరీంనగర్‌కు వెళ్లడంతో, ఆయన స్థానంలో ఎన్. దివ్యదర్శన్ రావును నియమించారు.ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామీణాభివృద్ధి పథకాల పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత

**(సదాశివ్పేట టౌన్ రిపోర్టర్ గాండీవం తెలుగు దినపత్రిక జూన్ 1)**

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను మార్కండేయ స్లం సమైఖ్యకు చెందిన ద్వాక్రా గ్రూప్ మహిళలు పెద్ద సంఖ్యలో పి ఎం. ఆర్ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మన తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి చీరలను 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ప్రతి ఒక్కరికి పంపిణి చేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ మన రేవంత్ రెడ్డి గారు తయారు చేసిహించినటువంటి చీరలు చాలా బాగున్నాయని అందరూ కట్టుకునేలా తయారు చేయించినందుకు గాను తన12వ వార్డు ప్రజల తరపున వారికి ప్రతేక ధన్యవాదములు తెలియజేశారు. రానున్న రోజులలో ఇంకా మరింత కొత్త ఆలోచనలతో ఈ చీరలను రూపొందించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం ఆర్.పి రుమాండ్ల శారద, ఎస్ హెచ్ జి (ఓబి) మాలె అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని పులిమామిడి మమత తెలిపారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కొత్త వస్త్రాలు అందించడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు.



# సంక్షేమం - ఎన్డీయే తోనే సాధ్యం!





## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

**శ్రీకాళహస్తి. గాండీవం దినపత్రిక జూన్ 1**

సంక్షేమానికి కొత్త నిర్వచనాన్ని ఇస్తూ పేదవారి బాగోగులు చూడటమే అసలైన రాజకీయంగా చెప్పడమే కాకుండా, చేతల్లో చేసి చూపుతున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం సాధ్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణం,పూసల వీధిలో ఎన్డీయే కూటమి నాయకులు... వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛను పంపిణీ చేయడం జరిగింది.

**కేంద్రం సహకారం మరువలేనిది**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఒక పక్క రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, మరో పక్క రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారంతో కేంద్ర పథకాలను పునరుద్ధరించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ కు సరైన సమయంలో తగినంత సహకారం అందించిన నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

**దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం "ఎన్టీఆర్ భరోసా పెన్షన్"**

భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడా అమలు చేయని రీతిలో సామాజిక భద్రతా పింఛను అత్యధికంగా పంపిణీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నార్తుల సంక్షేమానికి ఏ విధంగా నిబద్ధతతో పనిచేస్తున్నది తెలుస్తున్నది అని, దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఉదయం ఆరింటి కల్లా ప్రారంభమైంది అని తెలిపారు. జూన్ నెలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి రూ.2,728 కోట్లు విడుదల చేయడమే కాక, జూన్ నుంచి 5,606 స్పౌజ్ పెన్షన్లు మంజూరు చేసిందని, ఇప్పటి వరకు సామాజిక భద్రతా పెన్షన్ల కోసం రూ.65,886.57 కోట్లు విడుదల చేసిన సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క 'మొదటి ప్రాధాన్యత పేదల సంక్షేమం' అని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద కుమార్ కొనియాడారు.

**'సంక్షేమం – అభివృద్ధి' – శాంతిభద్రతల సంరక్షణతోనే సాధ్యం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చూసి జగన్ రెడ్డి మరియు అతని బృందం ఓర్వలేక చౌకబారు విమర్శలకు దిగుతోందని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు, ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై ఉన్న విశ్వాసంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు రావడం నచ్చని అరాచకవాదులు వైసిపి వారు అని, ఇందులో భాగంగానే ఇప్పుడు నంద్యాలలో వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం ఘటనను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని చలపతి నాయుడు విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించి, వేలాది మందికి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పిస్తే, ఇప్పుడు వైసీపీ నేతలు డీఎస్సీ నియామకాలలో అక్రమాలు జరిగాయని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని చలపతి నాయుడు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గాలి చలపతి నాయుడు, మిన్నల్ రవి, కోలా ఆనంద్, డా.యం.ఉమేష్ రావు,వజ్రం కిషోర్,చాంద్ బాషా,బి.గిరిధర్,కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**జమ్మికుంట, జూన్ 01, గాండీవం :**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పోలీసు అధికారులు సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రవి, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం సహాయంతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్ ఫారాలు, ప్రయాణికుల సామాన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా మాదక ద్రవ్యాల రవాణా జరిగే అవకాశాల నేపథ్యంలో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.సీఐ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయం లేదా రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని. ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.





# పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్

**వైసీపీని వీడి టీడీపీలో చేరిన బొంతలపల్లికి చెందిన 35 కుటుంబాలు**

**ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరిక**

**పుట్టపర్తి గాండీవం దినపత్రిక , జూన్ 1:**

పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. బొంతలపల్లి గ్రామానికి చెందిన 35 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.బొంతలపల్లి సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిల చేతుల మీదుగా టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువతకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందున ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో ప్రజలు పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.వైసిపి నుంచి టీడీపీలోకి చేరిన వారిలో గంగాద్రి నాగరాజు రమేష్ రవి చిరంజీవి మనోహర్ చందు భాస్కర్ నరసింహులు పెద్ద గంగుల లక్ష్మయ్య లక్ష్మీనరసమ్మ లక్ష్మమ్మ చిన్న గంగులప్ప లక్ష్మీపతి ,లక్ష్మీనరసమ్మ ,నీలమ్మ ఈశ్వరమ్మ ,సుశీల వైష్ణవి లక్ష్మీదేవి శారద ,రేణుక గంగులమ్మ ,సాయి ,లలిత ,హరి తులసి, మునెప్ప ,శైలజ, నారాయణమ్మ టీడీపీ కండువా కప్పుకొని టీడీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో... దగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ యువతపోరు... కదంతొక్కిన నిరుద్యోగ యువత

**మెగా కాదు.. ఇది 'దగా' డీఎస్సీ..! నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందంటూ వైఎస్సార్సీపీ నిప్పులు..!!**

**కదంతొక్కిన నిరుద్యోగ యువత..! కలెక్టరేట్‌ను ముట్టడించిన వైఎస్సార్సీపీ శ్రేణులు..!!**

**స్పోర్ట్స్ కోటా, కటాఫ్ మార్కుల్లో భారీ గోల్‌మాల్..! డీఎస్సీ అక్రమాలపై 'సీబీఐ' విచారణ జరపాల్సిందేనని డిమాండ్..!!**

**ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు లోకేశ్.. కావాల్సింది నిరుద్యోగుల భవిష్యత్తు..! విద్యాశాఖ మంత్రిపై వైసీపీ నేతల ధ్వజం..!!**

**(నంద్యాల గాండీవం దినపత్రిక జూన్ 1 )**

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగుల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి..! కష్టపడి, రాత్రింబగళ్లు చదివిన మెరిట్ అభ్యర్థుల జీవితాలు కూటమి ప్రభుత్వ నిర్వాకంతో నట్టేట మునిగాయి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న 'మెగా డీఎస్సీ' కాస్తా.. అక్రమాలు, అవకతవకలతో 'దగా డీఎస్సీ'గా మారిందంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చింది. సోమవారం నంద్యాల వేదికగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'యువతపోరు' హోరెత్తింది. నూనెపల్లి సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు నిరుద్యోగులు కదంతొక్కారు. తమకు జరిగిన అన్యాయంపై, డీఎస్సీలో జరిగిన భారీ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఉరుములా గర్జించారు..! కూటమి ప్రభుత్వంలో... దగా..! అవును, నమ్మి ఓట్లేస్తే నిరుద్యోగుల గొంతు కోశారంటూ అభ్యర్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. డీఎస్సీ అభ్యర్థుల ఎంపికలో భారీగా అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనల సైరన్ మోగించింది. నంద్యాల నూనెపల్లి సర్కిల్ సాక్షిగా నిరుద్యోగ యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది. జిల్లా కలెక్టరేట్ వైపు వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగుల అడుగులు.. కూటమి ప్రభుత్వ గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, ఎమ్మెల్సీఇస్సాక్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగులబిజేంద్రనాథ్ రెడ్డి, స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ కాటసాని ఓబుల్ రెడ్డి, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో కలెక్టరేట్ దద్దరిల్లిపోయింది. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే 'సీబీఐ విచారణ' జరిపించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ..కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై సింహస్వప్నమై గర్జించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు నిరుద్యోగుల బాధలు పట్టడం లేదని, ఆయనకు కేవలం సోషల్ మీడియా, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లపై ఉన్న శ్రద్ధ.. యువత భవిష్యత్తుపై లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ట్విట్టర్, ఫేస్‌బుక్‌లు కాదు నిరుద్యోగుల భవిష్యత్తు ముఖ్యం..!" "దమ్ముంటే.. ధైర్యముంటే.. స్పోర్ట్స్ కోటా మెరిట్ లిస్ట్‌ను




బహిరంగపరచండని మంత్రి లోకేశ్ ను డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ కోటాలో, ఓపెన్ కేటగిరీ కటాఫ్ మార్కుల వెల్లడిలో దారుణంగా గోల్‌మాల్ చేశారని.. అర్హులైన, రాత్రింబగళ్లు కష్టపడిన మెరిట్ విద్యార్థులను నట్టేట ముంచారని మండిపడ్డారు. పారదర్శకత ఉంటే.. దమ్ముంటే ఆ స్పోర్ట్స్ కేటగిరీ లిస్ట్ ను ఎందుకు దాస్తున్నారని, ఎందుకు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్షలాది సచివాలయ ఉద్యోగాల ప్రక్రియను ఎటువంటి అవినీతి లేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా నేతలు గుర్తు చేశారు. కానీ నేడు, కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు అన్యాయం జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, అభ్యర్థుల పక్షాన ఉండి చివరి శ్వాస వరకు పోరాటం చేస్తామని వైసీపీ శ్రేణులు స్పష్టం చేశాయి. మరి ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం కళ్లు తెరుస్తుందా? నిరుద్యోగులకు న్యాయం చేస్తుందా? లేక సోషల్ మీడియా ముసుగులోనే కాలం వెళ్లదీస్తుందా అనేది చూడాలి. కార్యక్రమలో నంద్యాల అసెంబ్లీ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా యువజ విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డా. శశికళ రెడ్డి, కల్లూరి రామ లింగా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యవర్గసభ్యులు,వైసీపీ నంద్యాల జిల్లా లీగల్ సెల్ సభ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యతిరేక శక్తుల కుట్రల వల్ల మన అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి ముప్పు వాటిల్లుతున్నది..

**తెలంగాణ గాండీవం దినపత్రిక జూన్ 1**




మన అస్థిత్వ రక్షణకు మరోసారి మనమంతా ప్రజా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది...మళ్లీ తెలంగాణపై కుట్రలకు వ్యతిరేకంగా కేసీఆర్ గారి నాయకత్వంలో పోరాటం చేద్దాం...మన తెలంగాణను రక్షించు కుందాం..ఈ పోరాటానికి పునరంకితం అవుతామని తెలంగాణ సైనికులుగా మనమంతా ప్రతిజ్ఞ చేద్దాం.. ?ఈ మేరకు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు స్టేటస్ మరియు డీపీగా పెట్టుకుని ప్రతిజ్ఞ పూనుకుందాం

# ప్రజల్లో రోడ్డు భద్రత, తల గాయాల నివారణపై చైతన్యం కోసం "హెల్మెట్ ఆన్ వర్రీస్ గోన్ " సందేశంతో భారీ హెల్మెట్ శిల్పావిష్కరణ చేసిన

**సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్**

**సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్**

**-- మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వినూత్న అవగాహన కార్యక్రమం**

**సికింద్రాబాద్, జూన్ 1, 2026:**

రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలు, తీవ్ర తలగాయాలను తగ్గించేందుకు హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భారీ హెల్మెట్ శిల్పాన్ని ఘనంగా ఆవిష్కరించారు. "హెల్మెట్ ఆన్ వర్రీస్ గోన్ " అనే సందేశంతో రూపొందించిన ఈ ప్రత్యేక శిల్పం నగర ప్రజలకు రోడ్డు భద్రతపై నిరంతర అవగాహన కల్పించే చిహ్నంగా నిలవనుంది.మెడికవర్ హాస్పిటల్స్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ శిల్పావిష్కరణ కార్యక్రమానికి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్ మరియు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై శిల్పాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాల వల్ల జరిగే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ ధరించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు మాట్లాడుతూ, అత్యవసర విభాగానికి వచ్చే ప్రమాద బాధితుల్లో చాలా మంది తలకు తీవ్ర గాయాలతో చేరుతున్నారని, హెల్మెట్ ధరించి ఉంటే వారి ప్రాణాలు మరియు జీవన నాణ్యతను కాపాడే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుందని వివరించారు. మెదడుకు గాయమైతే చికిత్సతో ప్రాణాలు కాపాడగలిగినా, కొన్నిసార్లు జ్ఞాపకశక్తి కోల్పోవడం, శాశ్వత వికలాంగత్వం, కోమా వంటి తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.నగర నడిబొడ్డున ఏర్పాటు చేసిన ఈ భారీ హెల్మెట్ శిల్పం ప్రతిరోజూ వేలాది మందికి "ప్రయాణం ఎంత చిన్నదైనా హెల్మెట్



తప్పనిసరి" అనే సందేశాన్ని గుర్తు చేస్తూ రోడ్డు భద్రతకు ప్రతీకగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం ూాబౌూ=జు ట ూాxఎజు కార్యక్రమం కింద మెడికవర్ హాస్పిటల్స్ మరియు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు, రోడ్డు భద్రత మరియు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి, మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. రమేష్ శిఘాకోలి, హెడ్ ఆఫ్ క్రిటికల్ కేర్ డా. బాలసుబ్రహ్మణ్యం, సెంటర్ హెడ్ కృష్ణవేణి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ మరియు పోలీసు శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జనగణన ఇంటి సర్వే గడువును మరో 15 రోజులు పొడిగించాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**

**హైదరాబాద్, గాండీవం దినపత్రిక జూన్ 01:**



దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనగణన ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే (హౌస్ లిస్టింగ్) గడువును మరో 15 రోజులు పొడిగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రధానమంత్రికి ఓ లేఖ వ్రాశారు. రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు ప్రాంతాల్లో వేసవి సెలవులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవసరాల కారణంగా లక్షలాది కుటుంబాలు తమ నివాస గృహాలకు దూరంగా ఉండటంతో ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా వెలువడిన అధికారిక సమాచారం ప్రకారం తెలంగాణలోనే సుమారు 20 లక్షల ఇండ్లలో సర్వే ఇంకా పెండింగ్లో ఉన్నట్లు వెల్లడైందన్నారు. రాష్ట్ర జనాభా 4 కోట్లకు పైగా చేరే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి కుటుంబం వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం అత్యంత కీలకమని గుజ్జ సత్యం అన్నారు. జనగణన అధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన, నిధుల కేటాయింపు, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకించి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, వలస కార్మికులు, అద్దె ఇళ్లలో నివసించే కుటుంబాలు మరియు విద్యార్థుల వివరాలు నమోదు కాకుండా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే గడువు ముగిసే సమయానికి ప్రజలు తమ స్వగ్రామాలు, నివాస ప్రాంతాలకు పూర్తిగా చేరుకోకపోవడంతో అనేక కుటుంబాలు జనగణనకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జనగణనలో ఒక్క కుటుంబం కూడా మినహాయింపుకు గురికాకుండా సమగ్ర సమాచారం సేకరించాలంటే కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రస్తుత గడువును కనీసం మరో 15 రోజులు పొడిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సర్వేపూర్తి కాని ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగిలిన కుటుంబాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. సమగ్ర జనగణన ద్వారానే దేశంలోని అన్ని సామాజిక వర్గాల నిజమైన జనాభా, అర్థిక సామాజిక పరిస్థితులు వెలుగులోకి వస్తాయని, తద్వారా అభివృద్ధి ఫలాలలు ప్రతి వర్గానికి సమానంగా చేరే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# మావల మండలంలో ముందస్తు అరెస్టులు ఖండించండి.

-రైతుకూలీ సంఘం,, ఏ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర కమిటి ల డిమాండ్

**గోదావరిఖని జూన్ 01 గాండీవం**

మావల మండలం కొమరంభీమ్ కాలనీ ప్రజలను అక్రమంగా నిర్భందిస్తున్న ప్రభుత్వ చర్యను రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఏ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ౹. రత్నకుమార్ తీవ్రంగా ఖండించారు. ఇండ్ల స్థలలు, పొడుభూములు కావాలనడం నేరమా? తమ న్యాయమైన హక్కును ప్రభుత్వనికి విన్నవించుకోవడం కై ఛలో ప్రగతి భవన్ ప్రజా భవన్ కు 2–జూన్2026న తరలి పోదామనాడం. రేవంత్ సర్కార్ దృష్టిలో ఘోరమైన చర్య.ప్రగతి భవన్ ముందు కార్యక్రమం విచ్చిన్నం చేయడానికి బలవంతపు పోలీస్ కస్టడీ మన రాజ్యాంగంలోని స్వేచ్చా హక్కుకు అడ్డం పడుతుంది. ఆదివాసీలపై ఏ ప్రభుత్వమైన అణిచివేతనే మార్గంగా చూడటం సిగ్గుచేటు. ములవాసులైన అదివాసులపై అణిచివేత ను రైతుకూలీ సంఘం, ఏ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర కమిటీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. రాజ్యంగంలోని హక్కులు అడగడం ఆదివాసుల హక్కు. ఎన్నికల్లో వాగ్దానాల వాన కురిపించిన రేవంత్ సర్కార్ ఆదివాసుల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలి. ముందస్తు అరెస్ట్ లను నిలిపివేసి హైదరాబాద్ ప్రగతి భవన్ వద్ద నిరసనకార్యక్రమం కు అడ్డంకులు తొలగించాలని మేము డిమాండ్ చేస్తున్నాం.మావలు కొమరంభీమ్ కాలనీ ప్రజలఆందోళనకు ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, కార్మిక కర్షక వర్గాలు మద్దతు గా నిలిసి అక్రమ అరెస్టులను వ్యతిరేకించాలనిరైతుకూలీ సంఘంతెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ఏ ఐ ఎఫ్ టీ యు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ౹ రత్న కుమార్ మనవి చేస్తున్నాం అన్నారు.



# నల్లగొండ జిల్లా రైతాంగానికి జరిగిన ధాన్యం నష్టంపై వినతి.... గోలి సైదులు

**నల్లగొండ జిల్లా గాండీవం దినపత్రిక జూన్ 1**

నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో జరిగిన ఒకతవకల గురించి కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన గోలి సైదులుకన్స్యూమర్ ఎఫైర్స్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్ 17, తేదీ: 04-10-2025 ప్రకారం ప్రతి 40 కిలోల గన్నీ బ్యాగుకు అదనంగా ఎక్కువ తూకం వేయాలని ఎక్కడా పేర్కొనలేదు. అలాగే 6.0 క్లాజ్‌లో తాలు గరిష్టంగా 3% వరకు (40 కిలోలకు సుమారు 1.2 కిలోలు) ఉండవచ్చని మాత్రమే పేర్కొనబడింది.అయితే, అనేక కొనుగోలు కేంద్రాలలో తాలు పేరుతో సుమారు 2 కిలోలు, వెట్ లాస్ పేరుతో అదనంగా కోత విధించడం వల్ల ఒక్కో గన్నీ బ్యాగుకు దాదాపు 4 కిలోల వరకు ధాన్యం రైతులు నష్టపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా హమాలీల ఖర్చులను కూడా రైతులే భరించాల్సి వచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో సుమారు 7.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిన నేపథ్యంలో, ప్రతి 40 కిలోల బ్యాగుకు అదనంగా 4 కిలోల ధాన్యం తీసుకున్నట్లయితే రైతులకు భారీ స్థాయిలో నష్టం జరిగినట్లు అర్థమవుతోంది. ఈ నష్టం విలువ కోట్ల రూపాయలలో ఉంటుందని అంచనా వేయవచ్చు. అందువల్ల,. జీవో ఎంఎస్ నెంబర్ 17, తేదీ: 04-10-2025 నిబంధనలకు విరుద్ధంగా రైతుల నుండి అదనంగా తీసుకున్న ధాన్యంపై జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం లేదా బకాయి మొత్తాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము.రైతు చెమటకు విలువ ఇవ్వాలి... రైతు నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలి.గోలి సైదులునల్లగొండ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి.



# ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల సొంతింటి కల సాకారం....

## టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి గాంధీ గాండీవం దినపత్రిక , జూన్ 01:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేస్తోందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు పండగ వాతావరణం లో జరిగాయి. పట్టణంలోని 19వ వార్డు బాబానగర్ కాలనీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత, మున్సిపల్ చైర్మన్ వనిత,మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం కల్పిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం అందుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని,పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే సామాజిక అభివృద్ధి కార్యక్రమమని ఆమె అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలి..

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి..

## జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి

**తెలంగాణ గాండీవం దినపత్రిక జూన్ 1**

కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (జ×ఖ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు,కార్మికులు పనిచేస్తున్నారూ గ్రామ ప్రజల ఆరోగ్యాలు కాపాడడంలో గ్రామంలోని పరిసరాలు పరిశుభ్రతలో ముఖ్య భూమిక పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకుండా చాలీచాలని వేతనాలు ఇస్తూ పాలకవర్గాలు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు 30% పిఆర్సి అమలు చేయకుండా జీవో నెంబర్ 51ని తెచ్చి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికులకు నష్టం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే గ్రామ స్థాయిలో పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్ లో జమ చేయాలని, పంచాయతీ సిబ్బందిని రెండో పి ఆర్ సి లో గుర్తించాలి కనీస వేతనం నెలకు రూ 26000 ఇవ్వాలని, పంచాయతీ సిబ్బంది 60 సంవత్సరాలు పైబడిన అనారోగ్యం పాలైన మరణించిన ఇతర కారణాలవల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలం గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేవని తక్షణమే వారి




పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని,జీవో నెంబర్ 51 సవరణ చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి,కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ప్రభాదంలో మరణించిన సిబ్బందికి ఇరవై లక్షలు నష్టపరిహారం చెల్లించాలని,కార్మికులందరికీ 10 లక్షల ఇన్సిట్యూఎన్సీ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, మరణించిన కార్మికుని దాన సంస్కారాలు కనీసం రూ. 30000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ నర్సింగ్బాన్,అల్లెం సురేష్,బోయిన వెంకన్న, మాంకాల రాజశేఖర్, వాంకుడోత్ సూర్య, లాకావత్ సోముల,మాణిక్యం వెంకటేశ్వర్లు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ప్రాధాన్యతా క్రమంలో పనులు గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

## ఆమోదాల కోసం ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలి

## గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,జూన్ 01,గాండీవం**

గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి,మౌలిక వసతుల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణ ప్రణాళికను వివరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ**

గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ఎండోమెంట్స్ శాఖ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖకు కొంత నిధులు కేటాయించినందున అవసరమైన పనులను గుర్తించి,వాటి అంచనాలు,ప్రతిపాదనలను రూపొందించి సంబంధిత ఆమోదాల కోసం వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని,రహదారులు, ఘాట్లు,తాగునీటి సదుపాయం,పారిశుద్ధ్యం తదితర



అంశాలకు సంబంధించిన పనులను ముందస్తుగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్,ఎం డోమెంట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రియ,ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ ఎఫ్ మెదక్ ప్లాంట్ లో ఫైర్ సేఫ్టీ పైన అవగాహన

**(సదాశివపేట టౌన్ రిపోర్టర్ గాండీవం తెలుగు దినపత్రిక జూన్ 1 )**

వాలంటరీ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ లో భాగంగా ఈరోజు ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్లో ఫైర్ సేఫ్టీ పైన అవగాహన కల్పించడం జరిగింది ఇందులో దాదాపు 60 మంది వరకు వాలంటీర్స్ పాల్గొన్నారు. వారికి సంగారెడ్డి ఎస్ ఎఫ్ ఓ శ్రీకాంత్ రెడ్డి సదాశివపేట ఎస్ఎఫ్ఐ బిక్షపతి గారు ఫైర్ సేఫ్టీ మరియు ఫైర్ వఞఅఅస్త్రబఅంష్ట్ర మెథడ్స్ పైన అవగాహన కల్పిస్తూ డ్రిల్స్ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీ=ఖీ సిబ్బంది పటేల్, ఫైర్ స్టేషన్ సదాశివపేట సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# వైద్యుల నిర్లక్ష్యానికి ఐదు నెలల పసి బిడ్డ మృతి

## కుటుంబసభ్యుల వివరాల ప్రకారం

**(వికారాబాద్ గాండీవం దినపత్రిక జూన్ 1 )**



జిల్లా కేంద్రంలో మహావీర్ హాస్పిటల్ లో ఐదు నెలల పసిబిడ్డ మృతివైద్యుల నిర్లక్ష్యం వల్లే పసి బిడ్డ మృతి చెందినట్లు తెలిపిన కుటుంబసభ్యులునవాబ్ పేట్ మండల మినాపల్లి గ్రామానికి చెందిన జోగు మధుకర్, మౌనికల సంతానం ఐదు నెలల పసి బిడ్డ చనిపోవడంతో హాస్పిటల్లో రోధిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు మహావీర్ హాస్పిటల్ లో చిన్న పాపకు సెల్ ఫోన్ ద్వారా వైద్యం చేసిన డాక్టర్లుడాక్టర్ ల నిర్వాహకానికి బలైన చిన్నారి మృతదేహంతో హాస్పిటల్ వద్ద రోదిస్తున తల్లితండ్రులు

# సమాజంలో పురుష అహంకారానికి బలైన బాధిత మహిళలకు యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్న ప్రసాదాల వితరణ

**గాండీవం దినపత్రిక**

జూన్ 01 ఖమ్మం: సమాజంలో పురుష అహంకారం, కుటుంబ వేధింపులు మరియు వివిధ అన్యాయాలకు గురైన బాధిత మహిళలకు యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ అండగా నిలుస్తూ శక్తి సదన్ ఆశ్రమంలో భాదిత మహిళలకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, షేక్ జాఫర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను సమాజం ఖండించాలని, బాధిత మహిళలకు ప్రతి ఒక్కరూ మానసికంగా మరియు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. మహిళల ఆత్మగౌరవం కాపాడటానికి సామాజిక చైతన్యం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.డి.ఐ. జయరాజ్, సహాయ కార్యదర్శి రాకం శ్యామ్ బాబు, ట్రెజరర్ బోగా గిరి, సభ్యులు మంద వెంకటేశ్వర్లు, జైసన్, సాయి, సైదరావు హబీబ్, జబ్బార్, డాక్టర్ నర్సింహారావు, బాబా, శక్తి సదన్ సభ్యులు ప్రభావతి, మానస తదితరులు పాల్గొన్నారు. బాధిత మహిళలు తమకు అండగా నిలిచిన యూనిటీ ఇన్ డైవర్సిటీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు:

## జిల్లా యస్.పి డి.జానకి.

**మహబూబ్నగర్ గాండీవం దినపత్రిక జూన్ 1**




శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఒక ప్రకటనలో తెలిపారు.

కావున జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# హైదరాబాద్ క్యాచర్ ఫ్యాషన్ రన్‌వే--2026 పోస్టర్ ఆవిష్కరణ

## జూన్ 7న బేగంపేట హరిత ప్లాజాలో వైభవంగా నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 1:గాండీవం :**

నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న హైదరాబాద్ క్యాచర్ ఫ్యాషన్ రన్‌వే--2026 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బేగంపేటలోని కంట్రీ క్లబ్‌లో ప్రముఖుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు హీరో కిరణ్, నటుడు హరిహరన్, హీరోయిన్ మల్లిక, హెల్త్ అండ్ ఫిట్‌నెస్ మోటివేటర్ అను ప్రసాద్, ఆర్టిస్ట్ ఒ జర్నలిస్ట్ మున్నూరు చందు, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ దీపిక ముదిరాజ్, జర్నలిస్ట్ విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు సునీల్ వల్లల మాట్లాడుతూ, జూన్ 7న బేగంపేటలోని హరిత ప్లాజాలో హైదరాబాద్ క్యాచర్ ఫ్యాషన్ రన్‌వే--2026ను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ రంగంలో ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. చిన్నారులు, యువత, డైనమిక్ లేడీస్, స్టైలిష్ యూత్ తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశంగా నిలుస్తుందన్నారు.ఫ్యాషన్ షోలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా నమోదు చేసుకుని తమ స్థానాన్ని ఖరారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాంప్రదాయ, ఆధునిక, డిజైనర్ దుస్తులతో ప్రత్యేక ఫ్యాషన్ ప్రదర్శనలు ఆకట్టుకోనున్నాయని తెలిపారు. అలాగే సినీ రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, హీరోలు, హీరోయిన్లు, సామాజిక రంగ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.ప్రత్యేక అతిథుల సమక్షంలో ప్రతిభ కనబరిచిన వారికి పతకాలు, ప్రశంసా పత్రాలు, గుర్తింపు అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం పాల్గొనేవారికి మరియు అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఫ్యాషన్ రన్‌వే కార్యక్రమానికి ఫ్యాషన్ షో డైరెక్టర్ రాజు యాదవ్ మరియు ఎం.డి. సర్ఫరాజ్ సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ రన్‌వేలో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం నిర్వాహకులు సునీల్ వల్లలను సెల్ : 90000 36609 సంప్రదించాలని కోరారు.

